ANDHRA BHOOMI Regd. No. H/SD-6.
SECUNDERABAD, ANDHRA PRADESH

Grams "BHOOMI"
Phone: Editorial—72127
Office: Three Lines—72126

ఉదయం *

Largest Circulated Telugu Daily Published from the Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్ 249 పెం.మీ. వరకు పెం.మీ.	18	4-40
కంట్రాక్టు 250 పెం.మీ.	12 నెలలకు	3-30
కంపెనీ పెండర్లు, కోర్టు నోటీసులు		5-50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు పెం.మీ.		4-40
ప్యానల్స్ క్యాబినెట్		83-00
కంట్రాక్టు 120 ప్యానల్స్	12 నెలలకు	27-50

(పరోక్షపన్ను 20% అదనం)
వివరాలకు — అడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

30 THIRTY MARK BEEDI
BHARATH REDDI WORKS PRIVATE LIMITED, MANGALORE

113675

సంపుటి: 16 సంచిక 164 * సికిందరాబాద్ 16-3-1976 మంగళవారం * 6 పేజీలు 25 పైసలు

ఆదాయంపన్ను రేట్లు తగ్గింపు, పెక్కు వస్తువులపై సుంకాలలో రాయితీలు

320 కోట్లపూరించనిలోటుతో కేంద్ర బడ్జెట్ లోక్‌సభలో ప్రతిపాదన

కీలకరంగాలకుఅత్యధిక కేటాయింపులు: పరోక్ష పన్నులవ్యవస్థ పరిశీలనకుకమిటీ

నిర్బంధ పొదుపు కొనసాగింపు | కంపెనీలకు పర్చార్జీ మినహాయింపు | విదేశాలనుండి తిరిగి వచ్చేవారికి సౌకర్యం

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

అన్నిస్థాయిలలోనూ వ్యక్తిగత ఆదాయాలపై పన్ను రేట్లు తగ్గిస్తూ అనేక వినియోగ వస్తువులు, పారిశ్రామిక ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాలలో రాయితీలుచేస్తూ కేంద్రఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం 1976-77 సంవత్సర బడ్జెటును నేడు లోక్‌సభకు సమర్పించారు.

చౌకరకం సబ్బులు, రెడీమేడ్ దుస్తులు, సేఫ్టీ రేజర్లు, టేబిల్‌ఫ్యాను, మధ్యరకం రెఫ్రిజిరేటరు, చిన్న టెలివిజన్ సెట్టులు, కార్లు మొదలైన వాటికి ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించారు.

గత రెండు దశాబ్దాలలో భారీ యెత్తున పన్నురాయితీలు ప్రకటించిన తొలిబడ్జెట్ ఇదే. నూతన ప్రతిపాదనలద్వారా పన్నిక సంబంధ చలపెట్టిన అదనపు వనరులు 320 కోట్లు మాత్రమే అందులో 32కోట్లు రాష్ట్రాలకు చెందుతాయి.

ద్రవ్యోల్బణాన్ని నిరోధించడంలో ప్రభుత్వం సాధించిన విజయం ధరలలో ఏర్పడిన స్థిరత్వం. అన్ని ప్రధాన ఉత్పత్తి రంగాలలో సర్వత్రా ఏర్పడిన అభివృద్ధి దృష్ట్యా ఆర్థిక వ్యవస్థలో నూతన చైతన్యాన్ని కలిగించే ఉద్దేశంతో ప్రస్తుత బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. ఉత్పత్తులకు గిరాకీ లేకపోవడంవల్లనో ఉత్పాదక వ్యయం పెరుగడం వల్లనో దెబ్బతిన్న పరిశ్రమలకు రాయితీలు కల్పించడం ద్వారా ఉత్పత్తిని అభివృద్ధి పరచడం బడ్జెటు ఆశయం.

సంవత్సరానికి 15 వేలకు మించిన ఆదాయంగల ఇన్‌కంటాక్స్‌చెల్లింపుదారులకు వర్తించే నిర్బంధ డిపాజిట్ పథకాన్ని 1976జూలై నుండి మరోసంవత్సరం పొడిగించడంద్వారా జాతీయ కోణంలోనికి 30కోట్లు లభిస్తాయి. అధికాదాయ వర్గాల వారికి నిర్బంధ డిపాజిట్ మొత్తాలరేట్‌లో నాలుగుశాతం హెచ్చింపుచేశారు. అదనపు కస్టమ్ సుంకంలో సగంమేరకు నిర్బంధ డిపాజిట్‌గా మదుపుపెట్టడం మరో సంవత్సరంపాటు కొనసాగుతుంది.

1976 మార్చి 31 తర్వాత కొలంకొల్పిన కర్మాగారాలకు ఉన్నతప్రాంతాలకూ డెవలప్‌మెంట్ రిబేటుస్థానంలో డిప్రిసియేషన్ అలవెన్సును 20 నుండి 25 శాతానికి పైగా పెంచారు.

ఒక ప్రాతిపదికపై సంవత్సరంలో మామూలుకంటే ఎక్కువఉత్పత్తి సాధించినపరిశ్రమలలో ఎంపికచేసినవస్తువులపై ఎక్సైజ్‌సుంకంలో25 శాతంమేర రాయితీ మంజూరు చేయాలన్నది కూడా బడ్జెట్ సూచించిన మరోప్రధాన మినహాయింపు.

ఆహార రంగంలోనూ, విదేశ మారక ద్రవ్యం వినియోగంలోనూ పరిస్థితిసంతృప్తికరంగానూ ఆశాజనకంగానూ ఉండడం వల్ల 320 కోట్ల లోటును పూరించకుండా అట్లే ఉంచివేశారు.

బదవ ప్రణాళిక మూడవ సంవత్సరం అనగా 1976-77 సంవత్సరంలో ప్రణాళికాపెట్టుబడి వ్యయాన్ని-ఇదివరకెన్నడూ లేనిస్థాయికి 7,852 కోట్లమేరకుపెంచారు.

వ్యవసాయోత్పత్తిని అభివృద్ధిపరచడానికి ఎరువుల ధరలను బాగా తగ్గించివేశారు.

ప్రభుత్వ పింఛన్‌దార్లకు కాస్త్కాలికంగా మంజూరు చేసిన హెచ్చింపువల్ల ప్రభుత్వానికి 37 కోట్లు అదనపు వ్యయం వస్తుంది.

వ్యక్తి పన్నుల విషయంలో 1974లో అమలు పరచిన వాంచూకమిటీ సిఫార్సులను పాటిస్తూ ఆదాయంపన్ను గరిష్ట రేటును బడ్జెట్‌ద్వారా 77 నుండి 66శాతానికి తగ్గించారు. ఇప్పుడున్నట్టు 70 వేలు కాక లక్షరూపాయలకు పైబడిన ఆదాయాలకు గరిష్ట పన్నురేటు వర్తిస్తుంది. సంపదపన్ను రేట్లనుకూడా తగ్గిస్తున్నారు.

ఎక్సైజ్ సుంకాల తగ్గింపువల్ల సబ్బులు, డిటర్జెంటు, స్టెయిన్‌లెస్ స్టీలు బిళ్లు, రెడీమేడ్ దుస్తులు, డ్రై బ్యాటరీల ధరలు తగ్గుతాయి.

గిరాకీ లేనందువల్ల అమ్మకం దెబ్బతింటున్న టెలివిజన్ సెట్టులు, మధ్యతరహా రిఫ్రిజిరేటర్లు, కార్లు, బైక్లు, ట్యూబులు, బ్యాటరీలు చిన్నరకం ఫ్యాన్లపైనకూడా ఆర్థికమంత్రి ఎక్సైజ్‌సుంకం తగ్గించారు.

వ్యవసాయాభివృద్ధికి, ఇందనవనరుల పెంపుదలకు పూర్వకంగేఎక్కువనిధులు

(మిగతా 4వ పేజీలో)

బడ్జెట్ సంగ్రహ స్వరూపం

కోట్ల రూపాయలలో

	1975-76 సవరించిన అంచనాలు	1976-77 బడ్జెట్
రెవెన్యూ		
ఆదాయం	8028	8170
		(+) 48*
వ్యయం	7117	7690
	(+) 906	(+) 480
		(+) 48*
పెట్టుబడి కాతా		
ఆదాయం	4130	4428
వ్యయం	5526	5280
మొత్తంమీద లోటు	(—) 1396	(—) 857
	490	48*

వర్షీచేయని తదుగు 320
*ప్రతిపాదనల ఫలితంగా

పిఠాపురంవద్ద కాల్పుల్లో నలుగురు రైల్వే సిబ్బంది మృతి

విజయవాడ, మార్చి 15 (సమాచార్)

దక్షిణ మధ్యరైల్వేలోని విజయవాడ కాకినాడ పెసెంజర్ రైలుకి ఇక్కడికి దాదాపు రెండువందల కిలోమీటర్ల దూరంలో పుల పిఠాపురంవద్ద నేటిఉదయం చేతువత్తామున జరిగిన కాల్పుల సంఘటనలో ముగ్గురు రైల్వే ఉద్యోగులు ఒక పేట్రోల్, ఒక ట్రాలీమ్యాన్, రైల్వేరక్షణ సిబ్బందికి చెందిన రక్షక్ మరణించారు.

ఈ సంఘటనలో ఒక గ్యాంగ్‌మేట్ ఒక ఆర్.పి.ఎఫ్. రక్షక్ గాయపడినారు. వారిని కాకినాడజనరల్ ఆస్పత్రిలో చేర్చగా ఆస్పత్రిలో గ్యాంగ్‌మేట్ నలిమరణించారు. రక్షక్ కోలుకుంటున్నారు.

రైల్వే డివిజనల్ కార్యాలయం విడుదల చేసిన ఒక ప్రకటనలో రక్షక్ ఆర్పీ సంతోకల్ క్యాష్‌బాక్స్ యుద్ధావరకారం కాశం వేసిఉన్నదని డబ్బు ఏమీపోలేదని సంఘటన జరిగిన ప్రాంతం పనీసంలో గల దానివద్ద రక్షక్ తుపాకి దొరికిందని తెలిపారు. తనిపోయిన వారి కుటుంబాలకు గాయపడినవారికి రైల్వేవారు 500 రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా మంజూరు చేశారు. ప్రధాన సెక్యూరిటీ అధికారి, డివిజనల్ సూపరింటెండెంట్ ఈ సంఘటన జరిగిన స్థలానికి వరిశీలన నిమిత్తం వెళ్ళారు.

హైదరాబాద్‌లోని పోలీస్ కేంద్రకార్యాలయానికి అందిన సమాచారాన్ని అనుసరించి 14వ తేదీ రాత్రికే ఇన్స్పెక్టర్ సిబ్బందికి వేతనాలు చెల్లించడానికి రాజమండ్రి నుండి రక్షక్ తూనుగు. సీనీడరావు పేట్రోల్కు మహ్మద్‌గౌస్ పిఠాపురం వచ్చి పిఠాపురం స్టేషన్‌లోని ఇన్స్పెక్టర్ ఆఫీసులో విడుదిరించారు. వీరితోబాటు రైల్వే రక్షణ సిబ్బందిగా రాజమండ్రిలో చాలా కాలంక్రితం తనిచేసిన అతను రాత్రి పూట రక్షక్ రైలీలను మిందుగుండు సామగ్రిని దొంగిలించి విడుదిరున్న బదుగురిపై కాల్పులు జరిపాడనీ తర్వాత రైలీలీతమకొని పారిపోయాడని తెలుస్తున్నది.

దక్షిణమధ్య రైల్వే మహిళా సంఘ అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీరావ్ మృతుల కుటుంబాలకు వెయ్యిరూపాయల గాయపడిన వారికి 500 రూపాయల చొప్పున సహాయాన్ని మంజూరు చేశారు.

సహాయం మంత్రి చేయూత

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

బడ్జెట్ ప్రతిపాదనలను నిర్ధంలేని నని ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యమే అయినప్పటికీ ప్రతిపాదనల వల్ల తెల్పిన వల్లవంచి వలకావిప్పి వంటి తెరవడం అతనివల్ల కాలేదు. వంటి తెరచిన మనత సహాయ మంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీకే దక్కింది.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ సి.సుబ్రహ్మణ్యం ఉత్సాహంతో చేతిలో ఈ వల్లవంచి దరించి లోక్‌సభలో ప్రవేశించగానే సభ్యులు పెద్దపట్టున హర్షధ్వానాలు చేశారు.

బదుగంటలు కావడానికి ఒక నిముషం ముందే ఆయన తన స్థానానికి చేరుకున్నారు. కాని వంచితెరవడానికి ఎంత పెనుగులాడినా వలకా విప్పివడడం లేదు. సభ్యులు ఇది చూచి బల్లలు గుద్దుతూ గోలచేయసాగారు. ఇంతలోనే ఆయన కాబ సహాయ మంత్రి శ్రీ ప్రణబ్‌ముఖర్జీ పూనుకొని వలకీ పటకా లాగివేశారు. ప్రజాహితులు కాగితాలు బయటపడినవి. ఇదంతా స్పీకర్ ప్రవేశించేలోగానే జరిగిపోయింది. నిర్ణయించుకున్న ప్రకారం అచ్చితంగా సాయంత్రం జరుగరాదనుకు ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు.

* * *

ప్రేక్షకుల గ్యాలరీ. స్పీకర్ గ్యాలరీ రాజ్యసభ సభ్యులగ్యాలరీ ఇవన్నీతూతూ మంత్రిరాకముందే క్రిక్కిరిసిపోయాయి.

* * *

ప్రధాని ఇందిరాగాంధీ ఎర్ర చీరె అంచుగల తెల్లని చీరె ధరించి చీరె సవ్వడితో సభలోకి ప్రవేశించారు.

ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో "ఆర్థిక వ్యవస్థ దిశమారడానికి కారణమైన ద్విధపైన, చైతన్యశీలమైన జాతీయ తత్వం" అనే మాటలు చేర్చగానే సభ్యులు ప్రధాని వైపు చూస్తూ పెట్టిపెట్టున హర్షధ్వానాలు చేశారు.

నూతన ఆర్థిక కార్యక్రమం మన ఆర్థిక జీవితం తాలూకు అన్ని విభాగాలలో నూతన క్రమశిక్షణను, పేదరికమూ పురికొల్పిదని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించి సభ్యులు సభ్యులు తరిగి హర్షధ్వానాలు చేశారు.

"ఎవరికీ అతగా ఉండకూడదు అందరికీ దాలినంత లభించాలి" అన్న జాతి పిత సూత్రాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ లక్ష్యసాధనకై ప్రస్తుత బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించామని ఆర్థికమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యంతన ప్రసంగంలో చెప్పారు.

ప్రతి రూపాయిలో 34 పైసలమేర ప్రణాళికపై ఖర్చు

న్యూఢిల్లీ, మార్చి 15

వచ్చే ఆర్థిక సంవత్సరంలో పన్నుల వనూళ్లద్వారా ప్రభుత్వానికి లభించే ప్రతి రూపాయిలోనూ 24 పైసలు ఎక్సైజ్ సుంకాలనుంచి, 12 పైసలు రేవునుంకాల నుంచి, 8 పైసలు కార్పొరేషన్ పన్ను నుంచి, 2 పైసలు ఆదాయంపన్ను నుంచి రెండు పైసలు ఇతర పన్నులనుంచి లభిస్తాయి.

పన్నులరూపంలో కాక ఇతర విధాల ఆదాయం 15 పైసలు బుణాల వసూలు నుంచి 12 పైసలు మార్కెట్ బుణాలు, చిన్న పొదుపు మొత్తాలు, ప్రావిడెంట్ ఫండ్ల నుంచి తొమ్మిదీ పైసలు విదేశీ బుణాలనుంచి, ఎనిమిదిపైసలు ఇతర వనూళ్లనుంచి అందుపైసలు లభిస్తాయి. రెండు పైసల మేరకు ఉన్నలోటు భర్తీ కాకుండా మిగిలిపోతుంది.

ఇలా వసూలు చేసిన ప్రతి రూపాయిలోనూ 37 పైసలను ప్రణాళికకు, 19 పైసలను ఇతర అభివృద్ధి ఖర్చులకు వినియోగిస్తారు. దేశరక్షణకు ప్రతిరూపాయిలో 19 పైసలు. వడ్డీచెల్లింపునకు 11 పైసలు రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు గుట్టవరంగానూ, ఇతర విధాలుగానూ ఇచ్చేందుకు 6 పైసలు, ఇతర ఖర్చులకు 3 పైసలు వ్యయం చేస్తారు.

జాకబ్ మాలిక్‌కు గాయాలు

గ్లెన్‌కోవ్, న్యూయార్క్, మార్చి 15 (ఎ. పి)

ఐక్య రాజ్య సమితిలోని సోవియట్ యూనియన్ రాయబారి జాకబ్ మాలిక్ గతరాత్రి ఇక్కడ జరిగిన ఒక కారు ప్రమాదంలో గాయపడడంతో ఆయనను ఆస్పత్రిలో చేర్చిందారు. ఈ ప్రమాదంలో ఒకరు మరణించారు. మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.

ఈయేడాది స్వల్పంగా ఆహారదాన్యాల దిగుమతి

లోక్‌సభలో షిండే ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

వర్తమాన సంవత్సరంలో ఆహారదాన్యాలు కొంతమేరకు దిగుమతిచేసుకోవడం అవసరమైనా అని ఎంతో ఇప్పుడే తేల్చిచెప్పడం సాధ్యంకాదనిప్రణాళికాసంఘం దృష్ట్యా వాంఛనీయం కూడా కాదని నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే తెలిపారు.

శ్రీ వి. వి. నాయక్ వేసినప్రశ్నకు మంత్రి సమాధానంఇస్తూతన ఆహారదాన్యాల ఉత్పత్తి ఎక్కువగా ఉండనుకుతుందన్నప్పటికీ గత మూడు సంవత్సరాలకన్న 1975-76లో తలసరి లభ్యతమాత్రం ఆహారదాన్యాలు అధికంగా ఉత్పత్తయినట్టు ఆయన అన్నారు.

ప్రధానితో హితేంద్ర దేశాయ్ సమావేశం

న్యూఢిల్లీ మార్చి 15 (సమాచార్)

గుజరాత్ రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ హితేంద్ర దేశాయ్ నేడిక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని, కాంగ్రెసుపార్టీ ప్రెసిడెంటు శ్రీ బరువాను, హోంమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొన్నారు.

జనతాప్రభుత్వం ప్రభుత్వం రాజీనామా ఇచ్చిన తరువాత రాష్ట్రంలో రాజకీయ పరిస్థితి గురించి ఆయన వారికి వివరించారు.

రాజ్యసభలో బడ్జెట్ సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

1976-77 వ సంవత్సరపు సాధారణ బడ్జెట్‌ను రెవెన్యూ, బ్యాంకింగ్ శాఖ సహాయ మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ నేడు రాజ్యసభకు సమర్పించారు.

ఆర్థిక వ్యవస్థ పురోగతికి దోహదంచేసే బడ్జెట్

రాజకీయపారిశ్రామిక వేత్తల హర్షం

న్యూఢిల్లీ, మార్చి 15

ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టిన 1976-77వ సంవత్సరపు సాధారణ బడ్జెట్ సామాన్య మానవునికి వెలును బాటును కలిగించేదిగా ఉన్నదని ఉత్పత్తికి ప్రాధాన్యతనిచ్చే బడ్జెట్ అని పలువురు రాజకీయ నాయకులు, వాణిజ్య, పారిశ్రామికరంగానికి చెందిన ప్రముఖులు వ్యాఖ్యానించారు.

సి. పి. ఐ నాయకుడు శ్రీ ఎస్. ఎం. బెనర్జీ బడ్జెట్ ప్రతిపాదనలపై వ్యాఖ్యానిస్తూ, పింఛనును పెంచడం, కొత్త భీమాపథకాన్ని ప్రవేశపెట్టడం హర్షదాయకమని అన్నారు. అయితే, నిర్బంధ డిపాజిట్ పథకం కొనసాగడం దురదృష్టకరమని. ప్రభుత్వం ఇచ్చిన హామీకి ఇది విరుద్ధమని ఆయన చెప్పారు.

ప్రముఖ ఆర్థిక వేత్త శ్రీ వి. కె. ఆర్. వి. రావు మాట్లాడుతూ. మొట్టమొదటిసారిగా ఉపయుక్తమైన బడ్జెట్ ప్రతిపాదింపబడినదని వ్యాఖ్యానించారు. ఇంతకుముందు ఏ బడ్జెట్‌లోనూ అన్ని పూరిరాయితీలను కల్పించడం జరగలేదని చెప్పారు.

ఈ బడ్జెట్ ఉత్పత్తి ప్రధానంగాగలది అని మాజీ వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయ్‌షా అభివర్ణించారు. ఆదాయం పన్ను కనిష్టవరిమితిని 8వేల నుండి 12 వేలకు పెంచాలని సూచించారు.

ఇది సంపన్నుల బడ్జెట్ అని సి. పి. ఐ నాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఈ బడ్జెట్ సంపన్నులకు తగినంత వెసులు బాటు ఇచ్చినదని మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ వ్యాఖ్యానించారు. ప్రైవేటు రంగానికి ఈ బడ్జెట్‌లో నుంచి అవకాశాలను కల్పించడం జరిగిందని డాక్టర్ మాధ్యూకురేన్ అన్నారు.

1976-77వ సంవత్సరపు కేంద్ర బడ్జెట్ ప్రతిపాదన పట్ల అఖిలభారత వాణిజ్య, పారిశ్రామిక మండలి సమాఖ్య నేడు హర్షాన్ని వ్యక్తం చేసింది. సంపద పన్నురేట్లను తగ్గించడం పరోక్ష పన్ను అని సమాఖ్య అధ్యక్షులు శ్రీ హరిష్ మహేంద్ర వ్యాఖ్యానించారు.

వాస్తవిక బడ్జెట్

హైదరాబాదు, మార్చి 15

వాస్తవికతతోకూడిన ఈబడ్జెట్ సర్వతోముఖ ఆర్థిక వికాసాన్ని పెంపొందించగలదని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పారిశ్రామిక మండలి సమాఖ్య అధ్యక్షులు శ్రీ జి. మంగీలాల్ సురానా చెప్పారు.

ఆర్థిక వ్యవస్థ ముందుకు సాగడానికి కేంద్ర బడ్జెట్‌లోని ప్రతిపాదనలన్నీ

(మిగతా 4వ పేజీలో)

ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యంపై దర్యాప్తునకు చర్య

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

ఇరిగేషన్ ప్రాజెక్టుల అమలులో జాప్యానికి కారణాలేమిటో దర్యాప్తుజరిపి తగు పరిష్కారమార్గాలనుసూచించడానికి కేంద్రనీటివ్యవహారాల బోర్డులో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు ఇరిగేషన్ శాఖ ఉపమంత్రి శ్రీ కె. ఎల్. సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రపంచబ్యాంకు సహాయంపై శ్రీ తంగిదికా ప్రసాద్ సింగ్ అడిగినఅనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన పైవిధంగా ప్రకటించారు.

ఆర్థిక సహాయం పొందడానికి అర్హమైనవా కావా అనే విషయాన్ని నిర్ధారణ చేసుకోవడానికై ప్రపంచ బ్యాంకు బృందాలు స్వయంగా ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా మహారాష్ట్రతదితర రాష్ట్రాలలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను సందర్శిస్తున్నాయని ఆయన మూల్యాంకనాన్ని సమాధానంగా చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లోని పోతంపాడు ప్రాజెక్టుకు, గుజరాత్‌లోని కడన ప్రాజెక్టుకు ప్రస్తుతం ప్రపంచబ్యాంకు సహాయం లభిస్తున్నది. ఉత్తరప్రదేశ్‌లోని 14 జిల్లాలలో నీటివనరులసమకూర్చడానికి కూడా బ్యాంకు సహాయం లభిస్తున్నది.

కారద ప్రాజెక్టుకు ఆర్థికసహాయం లభించజేసే విషయాన్నికూడా ఈ బ్యాంకు పరిశీలిస్తున్నది.

సత్వరాభివృద్ధికై ప్రణాళికా ఖర్చు31శాతంహెచ్చింపు

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

1976-77లో 7852 కోట్ల రూపాయల ప్రణాళికావ్యయంతో బడ్జెట్ అంచనాలను ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు పార్లమెంటుకు సమర్పించారు. వర్తమాన ఆర్థిక సంవత్సరపు ప్రణాళికా వ్యయంకన్నా ఇది 31 పాయింట్ 6శాతం ఎక్కువ.

పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్న దృష్ట్యా ఈ హెచ్చింపు అవసరమైందని శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా అన్నారు. దేశ ప్రణాళికా చరిత్రలో ఇంత హెచ్చింపు మునుపెన్నడూ జరగలేదని కూడా ఆయన అన్నారు.

పై మొత్తంలో కేంద్ర ప్రణాళిక అంచనాలు 4090 కోట్ల రూపాయలు. ప్రభుత్వరంగ సంస్థల వనరులు కూడా ఇందులో చేరిఉంటాయి. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో ఈ అంతవాపొమ్ము 3154 కోట్లు.

పోతే రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రణాళికా వ్యయం అంచనాలు వర్తమాన సంవత్సరంలో 2812 కోట్లుకాగా కొత్త సంవత్సరం లో 3762 కోట్ల రూపాయలమేర ఉన్నాయి.

వ్యవసాయం, నీటిపారుదల, విద్యుదుత్పత్తి, పెట్రోలియం, బొగ్గు, ఎరువులు, ఉక్కు, రవాణా, కమ్యూనికేషన్ల రంగాలలో ప్రస్తుతం అమలులోగల పథకాలను పూర్తి చేయడానికి కొత్త ప్రణాళికలకు ప్రాధాన్యం ఇస్తారు.

కేంద్ర ప్రణాళిక, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రణాళికలకు కేంద్ర బడ్జెట్ నుండి 4759 కోట్లు కేటాయిస్తారు. రాష్ట్ర ప్రణాళికలకు కేంద్రం సమకూర్చే 1412కోట్ల రూపాయల సహాయం, కేంద్ర పాలిత ప్రాంతాల బడ్జెట్లు, కొండ ప్రాంతాలు, గిరిజనప్రాంతాల అభివృద్ధికి రూపొందించిన ఉపప్రణాళికా వ్యయం, గ్రామీణ విద్యుదీకరణ సంస్థ ద్వారా అమలుజరిగే విద్యుత్ పథకాల వ్యయం, ఈశాన్య ప్రాంత మండలం అవసరాలు కూడా ఇందులో చేరి ఉన్నాయి.

అంతేకాక, నీటిపారుదల, విద్యుత్ రంగాలలో ముఖ్యమైన పథకాల నిమిత్తం రాష్ట్రాలకు అవసరమైన పెట్టుబడులకు ప్రత్యేక ఆధ్వర్యంగా ఇచ్చే 294 కోట్ల రూపాయలు కూడా ఈ మొత్తంలో చేరి ఉన్నాయి.

వినోబాభావేతో సిద్ధేశ్వరప్రసాద్ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

కేంద్ర విద్యుచ్ఛక్తి శాఖ ఉపమంత్రి శ్రీ సిద్ధేశ్వర్ ప్రసాద్ నిన్న ఆచార్య వినోబాభావేతో పావునార్ ఆశ్రమంలో గంటకాలం చర్చలు జరిపారు.

యోహ్మల్‌లో జరిగిన అఖిల భారత ప్రకృతి చికిత్సా మండలి 14వ వార్షిక సదస్సుకు హాజరై తిరిగి ఢిల్లీకి వస్తూ ఆయన ఆచార్య భావేను కలుసుకున్నారు.

బలహీన వర్గాల గృహనిర్మాణానికి ప్రోత్సాహం

సంపదపన్నుమినహాయింపు

న్యూఢిల్లీ, మార్చి 15

దేశంలో గృహనిర్మాణ కార్యకలాపాలను, ముఖ్యంగా బలహీనవర్గాల ప్రజల నిమిత్తం జరిగే గృహనిర్మాణాన్ని ప్రోత్సహించడం కోసం ఆర్థికమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం 1976-77బడ్జెట్ ప్రతిపాదనలలో కొన్ని రాయితీలు ప్రకటించారు.

ఎనభై చదరపు మీటర్ల విస్తీర్ణానికి మించని క్రొత్తగా నిర్మించే ఇళ్లను అయిదేళ్ల వరకు సంపద పన్నునుండి మినహాయించారు.

కాఫీ, తేయాకు, రబ్బరుతోటల పని వారికి, పారిశ్రామిక పనివారికి నిర్మించే ఇళ్లను కూడా సంపద పన్నుమంచి మినహాయించారు.

పింఛన్ దార్లకు తాత్కాలిక సహాయం

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

పింఛనుదార్లకు ప్రస్తుతం లభించే పింఛనులో పది శాతం మొత్తాన్ని పది రూపాయల కంటె తగ్గని యాభై రూపాయలకు మించని రీతిలో అదనపు తాత్కాలిక సహాయాన్ని ఆర్థిక మంత్రి సుబ్రహ్మణ్యం నేడు ప్రకటించారు.

ఈ సహాయాన్ని పింఛనుదార్లకు ఇంతకుముందు ప్రకటించిన సహాయాన్ని ఈ రెండు సహాయాలను కలుపుకుని పింఛనుదార్లకు వర్తింపజేస్తామని మంత్రి ప్రకటించారు.

1975 అక్టోబర్ 1వ తేదీ నుండి ఈ పథకాన్ని వర్తింపజేస్తారు.

సామాన్యునిపై భారం తగ్గించడానికై వాడకం వస్తువులపై పన్నులలో రాయితీ

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

కేంద్రబడ్జెట్‌లోపెక్కువాడకం వస్తువులపై సుంకం తగ్గించడం ద్వారా పరోక్ష పన్నులలో రాయితీ ఇచ్చారు.

రెడీమేడ్ దుస్తులపైవిధిస్తున్న సుంకాన్ని పూర్తిగా రద్దుచేశారు.

చౌకరకం టాయిలెట్ సబ్బులపై సుంకాన్ని పన్నెండువందల శాతం నుండి పది శాతానికి, బట్టలు ఉతికే సబ్బులపై సుంకం ఏడువుండి బదు శాతానికి స్టెయిన్‌లెస్ స్టీల్ బిళ్లు పేస్టీ బ్లేడ్లపై సుంకం పదిశాతం నుండి ఒక శాతానికి డిటర్జెంట్లు ఇతర సబ్బుపౌడర్లపైసుంకం 15 నుండి పన్నెండువందల శాతానికి తగ్గించారు.

టార్చిలైట్లు, ట్రాన్సిస్టర్లకు వాడే రేకు చుట్ట బ్యాటరీ సెల్స్‌పై సుంకం 25శాతం నుండి 20 శాతానికి. చిన్నరకం టేబుల్ ఫ్యాను, పెడస్టల్ ఫ్యాన్లపై సుంకం పది నుండి బదు శాతానికి తగ్గించారు.

165 లీటర్ల నిల్వశక్తికి మించని మధ్యరకంరిఫ్రిజిరేటర్లపై సుంకం యాభై శాతం నుండి శాతానికి తగ్గించారు.

పరిశ్రమలలోవాడే రెఫ్రిజిరేషన్ ఏర్ కండిషనింగ్ యంత్రసామగ్రివిషయంలో సుంకాన్ని 120 శాతానికి తగ్గించారు. వాటర్‌హీటర్ల విషయంలో కూడా సుంకం రాయితీలు ఇచ్చారు.

మోటారు వాహనంలో నడిచే సైకిల్ రిక్షాలమీద ఎక్సైజ్ సుంకం ఉండదు.

మూలు వస్త్రాల తయారీదారులు ప్రతి మీటరు గుడ్డమీద దాని గరిష్ట విల్లం

(మిగతా 4వ పేజీలో)

పంచాంగం

మంగళవారం- మార్చి 16

స్వస్తిశ్రీ దాంద్రమానతాపినామసంవత్సర ఫాల్గుణ పౌర్ణమి ఉదయం గ. 8.23 నిలల పరకు తదుపరి కృష్ణపాడ్యమి రాత్రి గం. 4-38 నిలల వరకు తరువాత విదియ ఉత్తర రాత్రి గం. 8.48 నిలల వరకు తరువాత హస్త నక్షత్రం సూర్యోదయా త్పూర్వం గం. 6.04 నిలల నుండి ఉదయం గం. 7.27 నిలల వరకు.

ఉపయము ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, శుభము.

మధ్యాహ్న సాయం సమయములు క్రీడారంగసంబంధ విషయములకూ, బహిరంగసభలకూ శుభము.

వ్యాపారరంగం: దండి బంగారముల స్టాకులు పేర్లి ధర హెచ్చును. నూనెలు, నూనెగింజలు, ప్రత్తి జనవరి యాఖరుమగా నుండును.

ఆంధ్రభూమి

మంగళవారం, మార్చి 16

లెబనాన్ సంక్షోభ పరిష్కారావశ్యకత

లెబనాన్ పరిస్థితి ఎంతకూ కుదుటబడే సూచనలు కనిపించడం లేదు:- 11 నెలలుగా సాగుతున్న అంతర్యుద్ధం తీవ్రంగా పరిణమించే సూచనలుకనిపిస్తున్నాయి:- సైన్యం మత ప్రాతిపదికన చీలిపోయి ఒకవంక "అరబ్ జాతీయ సైన్యం" పేరిట ముస్లిములు, మరోవంక "లెబనీస్ విమోచన సైన్యం" పేరిట క్రిస్టియన్లు తమ అధీనంలోని ప్రాంతాలను ఎవరికి వారే పాలించడం ప్రారంభించడంతో దేశం చీలిపోయే ప్రమాదం ఎక్కువైంది:- అధ్యక్షుడు ఫ్రాంజీకి వ్యతిరేకంగా జనరల్ అజీజ్ అల్ అహదబ్ గురువారంనాడు సైనిక తిరుగుబాటు చేసే, సైనిక గవర్నర్‌గా లెబనాన్ పాలనా బాధ్యతలను తానే చేపడుతున్నట్లు ప్రకటించారు:- సైనిక అధిష్ఠానవర్గం మద్దతు కూడా తనకు ఉన్నదని ఆయన ప్రకటించారు:- అధిష్ఠానవర్గం అహదబ్ ప్రకటనను ధ్రువపరచలేదు గాని 48 గంటలలోగా కొత్త ప్రభుత్వంఏర్పడాలని, సైన్యం నుండి పరారైన వారందరికీ క్షమాభిక్ష ప్రసాదించాలని, రాజకీయ సంక్షోభ పరిష్కారానికి సిరియా మధ్యవర్తిత్వాన్ని మళ్లీ ప్రారంభించాలని కోరినది!- శుక్రవారం నాడు అధిష్ఠానవర్గం చేసిన ఈ ప్రకటనలో పేర్కొన్న 48 గంటల గడువు తీరిపోయినది:- అహదబ్ కోరినట్టు కాని, సైనిక అధిష్ఠానవర్గం ఆదేశించినట్టు కాని అధ్యక్ష పదవిలోనుండితప్పుకోడానికి ఫ్రాంజీ ఇష్టపడటం లేదు:- పదవిని అంటిపెట్టుకుని ఉండటానికే ఆయన నిర్ణయించారు:- తమనివాస గృహంచుట్టూ తనకువిధేయులైన సైనికులను,టాంకులను, కాపలా పెట్టుకున్నారు:- ఇది చూచి, అహదబ్ అధ్యక్ష పదవినుండి ఫ్రాంజీనైదొలగినట్టుగా భావించిపార్లమెంట్ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకోవాలని సూచించారు:- పార్లమెంట్ సభ్యులలోఅధిక సంఖ్యాకులుఫ్రాంజీనైదొలగడమే శ్రేయస్కరమన్న అభిప్రాయం కలిగి ఉన్నారు:- పార్లమెంట్ స్పీకర్ కమాల్ అల్ అసద్ శనివారంనాడు ఫ్రాంజీని కలుసుకుని ఈ విషయం చర్చించారు:- కాని స్వచ్ఛందంగా పైదొలగడానికి ఫ్రాంజీ సమ్మతించలేదు:- దేశంలోనిక్రిస్టియన్ వర్గాల ఒత్తిడికి ఆయనపై భాగా పడుతున్నట్టుకనిపిస్తుంది:- పార్లమెంట్ సభ్యులలో మూడింట రెండువంతులమంది అంటే 99మంది సభ్యులలో66 మంది తిరిగి పైదొలగమని తీర్మానించినట్టయితే తాను తొలగిపోతానని ఫ్రాంజీ పరరు విధించారు:- పార్లమెంట్ సభ్యులలో ఉభయ మతాలకు చెందిన 63 మంది సభ్యులు ఫ్రాంజీ పైదొలగితాత్కాలిక అధ్యక్షుడైన సైనా అధికారంలోకిరావడం మంచిదని భావిస్తున్న సూచనలు ఉన్నాయి:- పార్లమెంట్ సభ్యులు అబ్బాస్ మన్యూల్ ఈ విషయాన్ని పత్రికాగోష్ఠిలో వెలడించారు:- అయితేఇది అధ్యక్షుడుకోరిన సంఖ్యకు కొంచెంతక్కువగా ఉన్నది!- అంతిమాత్రం చేత ఆయన పైదొలగడానికివిరాకరించడం కొత్త సమస్యలను తెచ్చి పెడుతుంది!-

అధ్యక్షుడు మర్యాదగా పైదొలగకపోతే "సంస్కరణోద్యమం" ఈ సమస్యకు సైనిక పరిష్కారం కనిపెట్టగలదని తిరుగుబాటు నాయకుడు అహదబ్ హెచ్చరికచేశారు.- ఏదేమైనాసరే సైనిక ఒత్తిడులకు లొంగేదిలేదని అధ్యక్షునికి సన్నిహితమైన వర్గాలవారు ప్రకటించారు:- అధ్యక్షునికి సన్నిహితులు ఆంతరంగిక శాఖ మంత్రి అయిన కామిల్ చమౌన్ కూడా చట్టాన్ని గౌరవించడం, ఏ మార్పునైనా రాజ్యాంగ సమ్మతంగా జరపడం అవసరమని పట్టుబడుతున్నారు:-

లెబనాన్‌లో ఈ అనిశ్చిత స్థితి పొరుగున ఉన్న ఇజ్రాయిల్‌కు ఆందోళన కలిగిస్తున్నది:-ముస్లిం దళాలు అధిక భాగం సరిహద్దు ప్రాంతాలలో కేంద్రీకరించి ఉండటం, వారికి పాలస్తీనా గెరిల్లాల పట్ల అభిమానం ఉండటంతో తమ దేశంలో ఏంచిక్కులు సృష్టిస్తారో అని ఇజ్రాయిల్ ప్రధాని రాబిన్ టెల్ అవివ్‌లో ఒక ప్రకటన చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు:- అకారణమైనదేనైనా ఇజ్రాయిల్ ఇలాటి భయంతో తొందరపాటు చర్యకు దిగుతుందేమోనని అరబ్ వర్గాలవారికి అనుమానాలు వస్తున్నాయి:-ఫ్రాంజీ భీష్మించుకుకూర్చోవడంతో ఏర్పడిన ఈ అనిశ్చిత పరిస్థితిని పరిష్కరించడానికి పార్లమెంట్ వెంటనే చర్యలు తీసుకోవడం అవసరం:-అహదబ్ అన్నట్టు సైనిక పరిష్కారం కుదర్చడం సాధ్యపడే విషయంకాదు:- దాని వల్ల మరింత రక్తపాతం జరగడమేగాక, దేశంఛిన్నాభిన్నమైపోతుంది:- చీలికకు మరింత దగ్గరవుతుంది:- దేశ శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ఫ్రాంజీ పైదొలగినట్టయితే అకారణంగారాజకీయ ఉద్రిక్తత తగ్గి ప్రశాంతంగా ఆలోచించడానికి అవసరమైన, అనువైన వాతావరణం ఏర్పడుతుంది:- అప్పుడు మిగతాసమస్యలను ఉభయుల శ్రేయోభిలాషుల సహాయ సహకారాలతో పరిష్కరించుకోవచ్చు:-

వెనుకబడిన ప్రాంతాలలో కొత్త రైలుమార్గాల నిర్మాణం

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో సూచన

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికై కొత్తరైల్వే మార్గాలను నిర్మించాలని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో జరిగిన చర్చలో పలువురు సభ్యులు సూచించారు.

శ్రీ ఎమ్.సి. దాగా ఈ సమావేశంలో మాట్లాడుతూ ఆర్థికంగా ప్రయోజనకరంగా లేని రైలుమార్గాల నిర్వహణను రద్దు చేయాలని అన్నారు. శ్రీ ఎన్. పరాశర్ మాట్లాడుతూ ఇంతవరకూ ఆర్థిక ప్రయోజనాన్ని కలిగించడంలేదన్న రైలుమార్గాలను మధ్యలైన రైలుమార్గాలను కలిపినట్లయితే ఆర్థిక ప్రయోజనాన్ని సాధించవచ్చునని సూచించారు.

శ్రీ అర్.ఎస్. పాండే మాట్లాడుతూ రైలుమార్గాల ప్రక్కనున్న గ్రామాలను 20 కిలోమీటర్ల లోపల పేదరైతులకు వ్యవసాయానికై కేటాయించాలని సూచించారు.

శ్రీ గ్యానిదండ్ దోబా మాట్లాడుతూ ఇంకా నిర్మాణం పూర్తికాకుండా ఉన్న రైలు మార్గాలను త్వరలో పూర్తి చేయాలని అన్నారు.

శ్రీ వి. యస్. మహాజన్ ప్రసంగిస్తూ రైల్వేలు ముఖ్యంగా ప్రజాసౌకర్యానికే ఏర్పాటుచేసినవి కాబట్టి లాభనష్టాలతో ప్రమేయ పనికిరాదని అన్నారు.

శ్రీ కర్ణ కొరాన్ మాట్లాడుతూ రైల్వేల వ్యయాన్ని అందుపాటు చేయడానికై ఒక కమిటీని నియమించి రైల్వేలు లాభదాయకంగా నిర్వహించడానికి అవలంబించవలసిన విధానాల సూచనలతో నివేదికను తయారు చేయించాలని అన్నారు.

శ్రీ కె. గోపాల్ మాట్లాడుతూ రైళ్ళలో రెండవ తరగతిలో కుషన్ సీట్లు ఏర్పాటు చేయాలని అన్నారు.

శ్రీయుతులు నవంగ్ సాంగే, శ్రీమతి సుమిత్రా కులకర్ణి, డి. సి. గోస్వామి, శ్రీమతి షీలాకౌల్ ప్రభృతులు రైల్వే బడ్జెట్‌పై ప్రసంగించారు.

ఉద్యోగాలకై 93లక్షల మంది అన్వేషణ

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్‌ఛేంజీల ఇప్పటి జాబితాలను బట్టి 1975 చివరి దశ 93 లక్షల మంది ఉద్యోగార్హేచ్ఛకులున్నారని కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ బాల్ గోవిందవర్మ శుక్రవారం రాజ్యసభలో ప్రశ్న సమయంలో తెలిపారు.

కాని, వీరిలో అందరూ తప్పనిసరిగా నిరుద్యోగులని చెప్పడానికి వీలులేదని ఆయన అన్నారు.

ఐదవ పంచవర్షప్రణాళికలో, వ్యవసాయ, నీటిపారుదల విద్యుదుత్పత్తి, లఘు, మధ్యరకం పరిశ్రమలు, సంఘసేవలు వంటి విద్యా రంగాలలో ప్రణాళిక కార్యక్రమాలు అమలుపరచడం వల్ల చాలమందికి ఉద్యోగావకాశాలు ఉంటాయని ఆయన అన్నారు.

ఏజెంట్ ద్వారా దొంగతనాలు

మదిర, మార్చి 15

పిల్లలతో దొంగతనం చేయించి వాడు సంపాదించినదానిలో సగం తాను స్వాహాచేసే పెద్దదొంగల సంగతిఇక్కడితెలియవచ్చింది. ఈ విధంగా దొంగతనానికి ఉపయోగపడుతున్న 13 ఏళ్లబాలుడు సంధు సుందరరావు.

ఇతడు దొంగతనం చేసేపద్ధతి ఇది: సైకిలుమీద బయలుదేరి ఒకదుకాణంముందు సైకిలు ఆపి, ప్రక్కనున్న దురోకదుకాణంలో ప్రవేశిస్తాడు. ఒకదిన్నెపట్టుపుకొని బయటికివస్తాడు. కొంతసేపయిన తర్వాత ఆ దుకాణానికివెళ్లి, మీరు పొరపాటులో బిల్లర ఎక్కువ ఇచ్చారు. తీసుకోండి "అంటూ కొంత బిల్లర దుకాణదారుకుతిరిగి చెల్లించి, అతనిలో మాట్లాడుతూ అతనిని బాగా నమ్మించి అతడు వేరేపనిలో ఉండడంచూచి గల్లాపెట్టెలోని డబ్బులతీసుకొని జారుకుంటాడు.

ఇలాటి విద్యాదులు అందిన మీదట మదిర సబిన్‌స్పెక్టరు శ్రీ వి. విద్యాసాగరరావు ఇతనినిపట్టుకొన్నారు. సుందరరావుతను లాగడచేసిన దొంగతనాలు ఒప్పుకొని, తన సంపాదనలో సగం తనగురువుకు చెల్లిస్తున్నానని అన్నాడు పోలీసులు ఆగుదువో వంపెళ్లగా, శిక్షకు వరారైనాడు.

ఇకమీద ఇలాటిమోసాలుజరగకుండా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సి. నరసింహారావు,సబిన్‌స్పెక్టరు శ్రీ వి. విద్యాసాగర్ గట్టిదర్యాప్తు తీసుకుంటున్నారు.

రైల్వేల నిర్వహణ వెనుకంపట్ల లోక్‌సభలో హర్షం

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

రైల్వేలో ప్రయాణీకుల సౌకర్యాలు పెరగడం, పడుగుల రవాణా చురుగుగా సాగడం ఇత్యాది విషయాలన్నింటిలోనూ అభివృద్ధిని సాధించినందుకు రైల్వే శాఖను, రైల్వేలమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠిని నేడు లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యులేకాక ప్రతిపక్షసభ్యులుకూడా అభినందించారు. రైల్వేబడ్జెట్‌పై నేడు చర్చ పునః ప్రారంభమైన సందర్భంగా ఈ అభినందనలు వచ్చాయి.

రైల్వేల మాజీ మంత్రి శ్రీ కె. హనుమంతయ్య చర్చలో పాల్గొని ప్రసంగిస్తూ రైల్వేల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడానికి గత రెండు సంవత్సరాలుగాజరిగిన కృషికి ఈ అభివృద్ధి నిదర్శనమని అన్నారు. అయితే బడ్జెట్‌లో చూపిన 9 కోట్లు మిగులు నిజమైన మిగులుకాదనీ, రైల్వేలకు సాధారణ రెవెన్యూలనుండి కేటాయించే డబ్బులమొత్తాలువాటాదార్లకు చెల్లించవలసినదిగనిపించేస్థాయిలో మిగులు లెక్కలోనికి తీసికొనదగినది కాదనీ అన్నారు.

ఢిల్లీనుండి నేరుగా రైళ్ళు

దేశ ఆర్థిక పరిస్థితిమెరుగుఅవుతున్న దృష్ట్యా రైలుమార్గాలలో మీటర్‌గేజ్, బ్రాడ్‌గేజ్‌వంటి వివిధ గేజులు లేకుండా అన్నిరాష్ట్రాల రాజధానులనూ ఢిల్లీకనేదుగా రైలు ప్రయాణం చేసే ఏర్పాట్లు చేయడం అవసరమని శ్రీ హనుమంతయ్య సూచించారు.

రైల్వేలలో మమ్మంగా తూర్పురాష్ట్రాలలోని రైల్వేలలో సామగ్రి చౌర్యాన్ని అరికట్టే కఠిన చర్యలు తీసుకున్న పక్షంలో రైల్వేల ఆదాయం చాలావరకు వృద్ధి చెందే అవకాశం ఉంటుందని ఆయన సూచించారు.

కాంగ్రెస్ సభ్యులు శ్రీ పర్వేంద్ర నారాయణ్ సింగ్, శ్రీ డి. ఎన్. తివారీ కూడా రైల్వేశాఖను అభినందించారు.

డి.ఎమ్.కె. సభ్యుడు శ్రీ టి. కిరుట్టినియన్ ప్రసంగిస్తూ చిన్న బ్యాగన్‌లో నింపినంత సరకులపై సర్‌చార్జి విధింపు వల్ల పరకు రవాణాలో కొంత భాగల రోడ్డురవాణాకు మళ్ళే పరిస్థితి ఏర్పడవచ్చునని హెచ్చరించారు.

కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ డి.సి. గోస్వామి ప్రసంగిస్తూ రైల్వేలలో దొంగతనాలు, సామగ్రి చౌర్యాలు పెచ్చు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తంచేశారు.

దుర్భిక్ష ప్రాంతాల సహాయ పథకాలకు 20కోట్ల విడుదల

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

దుర్భిక్ష ప్రాంతాలను సస్యశ్యామలం చేయడానికి చేపట్టిన పథకాలలో కొన్ని బాగానే అభివృద్ధిని సాధించగలిగినా నిధుల కొరతవల్ల పూర్తికాలేదని ఆ పథకాలను పూర్తిచేయడానికి అవసరమైన నిధులను సమకూర్చే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు లోక్‌సభలో వ్యవసాయశాఖ సహాయమంత్రి షానవాజ్‌ఖాన్ తెలిపారు.

ముగ్గ ఆనంతం వేసిన ప్రశ్నపై వేసిన అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ వాలుగవ ప్రణాళికాకాలంలో దుర్భిక్షప్రాంతాలలోని ప్రజలకు ఉపాధికల్పించడానికి పెక్కు పథకాలను ప్రారంభించారనీ, దీనిలో కొన్ని శాశ్వతిక ఉపాధిని కల్పించి తక్షణ సహాయాన్ని అందించాయని అనీ దీర్ఘకాలిక ఫలితాలను అందివ్వలేకపోవనీ, అందువల్ల ప్రభుత్వం ఈ పథకాలనుగురించి ఎత్తుగడను మార్చిందనీ మరికొంతగా నిధులను అందించడంద్వారా దీర్ఘకాలిక ఫలితాలను ఇచ్చే పథకాలను పూర్తిచేయించడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలిపారు.

1975-76 సంవత్సరానికై ఇట్టి పథకాలకుగాను రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం 20 కోట్ల ఒక లక్ష రూపాయలను విడుదల చేసిందని ఆయన అన్నారు.

యు. పి. విద్యాసంస్థలలో పొగత్రాగటంపై నిషేధం

(ప్రజావాణి, మార్చి 15 (సమాచార్)

ఉత్తరప్రదేశ్‌లోని అన్ని విద్యాసంస్థల ఆవరణలలో పొగత్రాగడాన్ని నిషేధించారు.

లుముంబా యూనివర్సిటీ ఉపకార వేతనాలు

హైదరాబాద్, మార్చి 15

భారత్ సోవియట్ మైత్రీ, సాంస్కృతిక ఒప్పందం క్రింద మాస్కోలోని పాట్రిక్ లుముంబా విశ్వవిద్యాలయంలో ప్రతిభావంతులైన పదిమంది భారతీయ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి ఏర్పాటు ఉన్నది.

ఇందుకు సంబంధించిన దరఖాస్తులు ఢిల్లీ ఆఫీసు చేరవలసిన చివరితేదీ ఏప్రిల్ 3.

ఇతర వివరాలు పత్రికాసమావేశంలో భారత్-సోవియట్ సాంస్కృతిక సంఘం కార్యాలయంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ పద్మావతీరావు నుండి తెలుసుకొనవచ్చు.

రష్యాతో మైత్రీఒప్పందం రద్దుకై ఈజిప్టుపార్లమెంటుకు సాదత్ సిఫార్సు

కైరో, మార్చి 15 (రాయిటర్,ఎ.పి)

సోవియట్ రష్యాతో 15 సంవత్సరాల కాలానికై 1971 లో ఈజిప్టు చేసుకున్న మైత్రీ సహకార ఒప్పందాన్ని రద్దుచేయాలని ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ నిన్న రాత్రి ఈజిప్టు పార్లమెంటును కోరారు.

సోవియట్ రష్యాఒప్పందం ప్రకారం ఈజిప్టుకు సరఫరా చేయవలసిన ఆయుధ సామగ్రిని, విడిభాగాలను సరఫరా చేయడానికి విరాకరించిందనీ. అందువల్ల ఆ ఒప్పందాన్ని రద్దుచేయాలనీ, అన్వర్ సాదత్ పార్లమెంటును కోరారు.

ఒక ఏడాదిలోగా లేక 18 నెలల్లోగా ఈజిప్టులోని ఆయుధ సామగ్రి అంతా శేషం విరువయోగమై పోతుంది. ఈ పరిస్థితిలో రష్యా ఆ ఒప్పందం అనుసారంగా అయుధాలు సరఫరా చేయకుండా అరికంగా, సైనిక పరంగా ఈజిప్టును ఒత్తిడికి గురి అయేటట్లు చేస్తున్నది అని సాదత్ ఈజిప్టు పార్లమెంటుకు తెలియజేశారు.

1971 లో ఈజిప్టులోని రష్యా అనుకూల వర్గీయులు అన్వర్ సాదత్‌ను అధ్యక్ష పదవినుండి తొలగించాలని ప్రయత్నించగా వారిని సాదత్ అరెస్టు చేయించిన తరుణంలో 1971 మేనెలలో ఈఒప్పందం జరిగింది. రష్యా అధ్యక్షుడు పోడ్‌గోర్నీ కైరో వెళ్ళి ఈ ఒప్పందాన్ని త్వరగా ముగింపజేశారు.

పై విషయాన్నింటినీ అధ్యక్షుడు పరిశీలిస్తూ ఆ ఒప్పందం ఇప్పుడు కేవలం పనికిరాని చిత్తుకాగితం మాదిరిగా తయారైంది. అందువల్ల దానిని రద్దుచేయడానికై ప్రవేశపెట్టిన తీర్మానం ముసాయిదాను పత్రికలు ఆమోదించాలనికోరారు.

అత్యధిక మెజారిటీతో ఈ బిల్లును ఆమోదించే సూచనలు కానవస్తున్నాయి.

సంఘీభావ సాధనకై ముస్లిములకు ఫారూకీ విజ్ఞప్తి

హైదరాబాద్ మార్చి 15 (సమాచార్, ఏ. ఎన్. ఎస్)

పరకట్నం మొదలగు సాంఘిక దురాచారాలకు లోనుకారాదని జమ్మూకాశ్మీర్ మీర్ వాయిజ్ మౌలానాఫారూకీ నిన్న ముస్లిములకు విజ్ఞప్తి చేశారు.

మహమ్మదు ప్రవక్త జన్మదినం పండగ సందర్భంగా ముస్లిమ్ కామిరెడ్ మిల్లర్ అధ్యక్షుడు ఇక్కడ ఎగ్జిబిషన్ మైదానంలో ఏర్పాటుచేసిన బ్రహ్మాండమైన ప్రార్థన సమావేశంలో మీర్ వాయిజ్ మౌలానా మహమ్మద్ ఫారూక్ ప్రసంగిస్తూ ముస్లిములు సర్వమానవసౌభ్రాతృత్వ భావనను పెంపొందించుకోవాలని భాష, ప్రాంతీయ, మతపరమైన విభేదాలకు మనములో చోటివ్వరాదని అన్నారు.

వర్షాలుగు పండల సంవత్సరాల క్రితం మహమ్మదు ప్రవచించినబోధనలు నేడుకూడా అంతే ఉపయోగకరమైనవనీ శిరోధార్యమైనవనీ ఆయన అన్నారు. ఆయన బోధనలను పాటించాలని ముస్లిములకు ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రపంచంలోని ముస్లిములలో ఐక్యత పెంపొందవలసిన ఆవశ్యకతను గురించి ఆయన వివరిస్తూ ముస్లిములలో చీలికలు కల్పించడానికి సామ్రాజ్యవాదులు కుట్రలు సన్నముతున్నారని ఆయన అన్నారు.

సోంపేటలో కుటుంబ నియంత్రణ శిబిరం

(ఆంధ్రభూమి విలేకరి)

సోంపేట, మార్చి 15

స్థానిక రోటరీ లయన్స్ క్లబ్ బాలల విభాగం లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఇటీవల ఇక్కడ కుటుంబ నియంత్రణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ రామారావు, డాక్టర్ అదిశేషయ్య 147 ట్యూబెక్టమీ, 15 వెసెక్టమీ ఆపరేషన్లు చేశారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మోహనరావు రోగులకు ఉచితంగా చీరెలు, రోకలు పంచిపెట్టారు.

శిబిరం ముగింపునకు లయన్స్‌క్లబ్ జోనల్ అధ్యక్షుడు డాక్టర్ ఎ. విశ్వనాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ మోహనరావు సభకు అధ్యక్షతవహించారు. జిల్లా లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ కె. జయరామయ్య సభలో ఉపన్యసించారు. రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు శ్రీ శర్మ వందన సమర్పణ చేశారు.

అమరావతి పురావస్తురక్షణ కార్యక్రమం 17న ప్రారంభం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15

ఆంధ్ర విశ్వవిద్యాలయం తాలూకు గుంటూరు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం జాతీయ సేవాపథకం దళాలు అమరావతి, ధరణికోటలలోని అపూర్వ పురాతత్త్వ వస్తువుల రక్షణ ప్రచార కార్యక్రమాన్ని భారత పురాతత్త్వ పరిశోధనశాఖ ఆగ్నేయ మండలం అధ్వర్యాన కొనసాగిస్తాయి.

గుంటూరుజిల్లా అమరావతిలో మూడు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ కోస్తా ప్రణాళికాభివృద్ధి సంఘం అధ్యక్షురాలు శ్రీమతి జయప్రద నవంబర్ 17న రేపిక ప్రారంభోత్సవం చేస్తారు. ఈ ప్రారంభోత్సవానికి గుంటూరు పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రం ప్రిన్సిపాలు ఆచార్య ఎన్. దత్ అధ్యక్షత వహిస్తారు.

మార్చి 19వ తేదీ సాయంకాలం 4.00 గంటలకు అమరావతిమ్యూజియంలో భారత పురాతత్త్వ పరిశోధనశాఖ ఆగ్నేయ మండలం సూపరింటెండెంటు డాక్టర్ ఐ. కె. శర్మ "ఆంధ్రప్రదేశ్‌లోని పురాతత్త్వ వస్తువుల పరిరక్షణ" అనే విషయమై చిత్రాలు చూపిస్తూ ప్రసంగించారు.

లక్ష్మీనరసింహారెడ్డి మృతిపట్ల సంతాపం

విజయవాడ, మార్చి 15 (సమాచార్)

తెలంగాణాలోని ప్రముఖ కిసాన్ నాయకుడు, రాష్ట్ర రైతు సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ ఆరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి మరణంపట్ల విధానపరిషత్ సభ్యుడు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ వై. వి. కృష్ణారావుసంతాపం వ్యక్తంచేశారు.

చమురు అన్వేషణలో మిత్ర దేశాలకు సాంకేతిక సహాయం

భారత విధానంపై మాలవీయ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

చమురు నిధుల అన్వేషణలో మిత్రదేశాలకు తోడ్పడడమే ప్రభుత్వ విధానమనీ ఈవిషయంలో లాభాలాభాల ప్రసక్తిలేదనీ పెట్రోలియంశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు రాజ్యసభలో చెప్పారు.

టాంజానియా ప్రయోగాత్మకంగా చమురుగనుల అన్వేషణకై భారత, టాంజానియా మధ్య ఒప్పందాన్ని గురించి రాజ్యసభలో ఒకరడిగిన ప్రశ్నకు జవాబిస్తూ ఆయన పై వివరం చెప్పారు.

ఈప్రయోగాత్మక అన్వేషణ పథకంలో ఎంతమంది నిపుణులు పనిచేస్తున్నారు అని ఒకరడిగిన ప్రశ్నకు ఆయన జవాబిస్తూ ఇందుకై చమురు-సహజవాయువుల కమిషన్ 90 మంది నిపుణులను నియమించినదని చెప్పారు.

కొత్త కిరసనాయిల్ స్టవ్

పంటకు ఉపయోగించే గ్యాసీ పరిమితంగా లభిస్తున్నందువల్ల ఇండియన్ ఆయిల్‌కార్పొరేషన్‌వారు కొత్తకా ఒక కిరసనాయిల్ స్టవ్‌ను రూపొందించారనీ ప్రస్తుతం ఉన్న స్టవ్‌లకంటె హెచ్చుగా వేడిని, సౌకర్యాన్ని ఇచ్చే కొత్తస్టవ్ రెండు మూడు నెలల్లో విడుదల అవుతుందనీ శ్రీ మాలవీయ చెప్పారు.

వరకట్న నిషేధచట్టం సవరణల పరిశీలన

1961 లో ఆమోదించిన వరకట్న నిషేధచట్టాన్ని తదనంతర అనుభవాలు, రాష్ట్రప్రభుత్వాలు అమలుచేసిన సమాధానాలు, చేసిన సూచనల దృష్ట్యా సవరించే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదని న్యాయశాఖ సహాయమంత్రి శ్రీ వి. ఎ. సయీద్ మహమ్మద్ నేడు రాజ్యసభలో చెప్పారు.

జాతీయస్థాయిలో న్యాయశాఖ సర్వీసులు

అఖిల భారత స్థాయిలో న్యాయశాఖ సర్వీసును ఏర్పాటుచేయాలనే ప్రతిపాదనను కేంద్రప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ సయీద్ చెప్పారు. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వాలు ఏకీభావాన్ని ప్రకటించకపోవడంచేత 1969 లో ఈ ప్రతిపాదనను విరమించడం జరిగిందనీ దీనిని తిరిగి ప్రతిపాదించడానికై కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను సంప్రదిస్తున్నదనీ ఆయన చెప్పారు.

భూగర్భ రైల్వే

ఢిల్లీలో భూగర్భరైల్వే నిర్మాణానికి సంబంధించిన ప్రథమదశ కార్యక్రమ నిర్వహణకు ఆర్థిక, సాంకేతిక సౌకర్యం గురించిన పరిశీలన పూర్తయిందనీ ఈ పథకాల అమలును గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోనలేదనీ రైల్వే శాఖ డిప్యూటీ మంత్రి సర్దార్ బుట్టాసింగ్ నేడు రాజ్యసభలో చెప్పారు.

సగటు ఉత్పత్తి సాధించలేని రైతుల భూమి స్వాధీనం

- ఎ.పి. సింధే సూచన

డాపోలి, (మహారాష్ట్ర) మార్చి 15 (సమాచార్)

కమతాలలో ఎకరాకు సగటు ఉత్పత్తి సాధించలేని రైతులనుండి భూములను తిరిగి తీసుకునే పద్ధతి ప్రవేశపెట్టే విషయం యోచించడానికి సమయ మానన్నమైనదని కేంద్ర వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఎ.పి. సింధే నిన్న ఇక్కడ అన్నారు. కొంకణ వ్యవసాయ విశ్వవిద్యాలయం స్వర్ణకోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు. దేశంలో ఎకరాకు సగటు ఉత్పత్తి చాలా స్వల్పంగా ఉన్నదని దీనిని పెంచడానికి రైతులు కృషిచేయాలని ఆయన నూచించారు.

స్వదేశీ ఎరువుల ధరలు తగ్గించే ప్రతిపాదన

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్టు రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

రసాయనిక ఎరువులు, కెమికల్స్ అంతర్జాతీయ ధరలు తగ్గినందున తమ దేశంలో తయారయ్యే రసాయనిక ఎరువుల ధరలను తిరిగి నిర్ణయించే విషయమై భారతప్రభుత్వం ఏర్పాటుచేసిన కమిటీ పరిశీలిస్తున్నదని నేడు రాజ్యసభలో ఎరువులశాఖమంత్రి శ్రీ పి.సి. సేథి తెలిపారు.

శ్రీ డి.ఎన్. ద్వివేది వేసిన ప్రశ్నకు సేథి సమాధానమిస్తూ అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువుల ధరలు గణనీయంగా తగ్గినమాట నిజమనీ భారతదేశంలో ఎరువుల ఉత్పత్తి వ్యయం తగ్గలేదనీ వీటి తయారీకి అవసరమైన ముడిసామగ్రి ధరలు పెట్టుబడివ్యయం తగ్గలేదనీ సేథి అన్నారు.

సింధ్రీ ఎరువుల ఫ్యాక్టరీకి సాలుకు 12కోట్ల రూపాయల నష్టం వస్తున్నదనీ దుర్గాపూర్ ఎరువుల కర్మాగారానికి ఏటా పదికోట్ల రూపాయల నష్టం వస్తున్నదనీ ఈ ఫ్యాక్టరీలను ఆధునికం చేశారని మంత్రి తెలిపారు.

కొత్త అధ్యక్షుని ఎన్నికకు లెబనాన్ సైన్యం పిలుపు

బీరుట్, మార్చి 15 (ఎ.ఎస్.సి)

లెబనాన్ అధ్యక్షుడు సులేమాన్ ఫ్రాంజీ తమ పదవికి రాజీనామా చేయవిషయంలో బలప్రయోగానికి పూనుకోగలమని జనరల్ అజీజ్ అల్-అహదబ్ నిన్న హెచ్చరించాడు.

కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలని సైన్యం నుండి పారిపోయిన వారందరికీ క్షమాభిక్ష ప్రసాదించాలని, దేశ రాజకీయ రంగంలో ఏర్పడిన క్లిష్టపరిస్థితి పరిష్కారానికి సిరియా మధ్యవర్తిత్వం కొనసాగాలని తిరుగుబాటు సైనికవర్గం నాయకులు కోరుతూ, అందుకు నిర్ణయించిన గడువు ముగియడంతో తర్వాత ముప్పావు గంటకు పైవిధంగా హెచ్చరించాడు.

ఫ్రాంజీ తమ పదవికి రాజీనామా చేయాలన్న కోర్కెను ఆయన పదే పదే తిరస్కరించడంతో వారు మరొకవ్యక్తి కొత్త అధ్యక్షుడిని ఎన్నుకొనవలసిందిగా పార్లమెంటును కోరారు.

అదే సమయంలో ఫ్రాంజీకి విధేయులుగా ఉన్న సైనికులు, అధికారులు లొంగిపోవాలని హెచ్చరించారు.

ఇట్టి పరిస్థితిలో ఇక కొత్త అధ్యక్ష

గ్రామాలలో విద్యార్థుల తోడ్పాటుతో వస్త్రాల అమ్మకానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

జాతీయ జవుళిసంస్థ త్వరలో ఉత్పత్తి చేసే వస్త్రాలను విద్యార్థుల సహాయంతో గ్రామీణ ప్రాంతాలలో విక్రయించనున్నదానికి ఒక పథకం నిర్వహిస్తున్నది. ఈ పథకంలో పాల్గొంటున్న విద్యార్థులు వస్త్రాలను సూచించాలని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కెట్టీ తెలియచేశారు. కళాశాల అధికారులను కోరారు.

విద్యార్థులు ఈ పథకంలో చేరడానికి ఎలాంటి ఆటంకములు నెలకొనకపోవడం లేదు. పాఠశాల విద్యార్థులు, కళాశాల అధికారులు సిఫారసు చేసిన విద్యార్థులు ఈ పథకంలో చేరవచ్చును.

నెలకు వేయి రూపాయల ఉత్పాదన చేస్తే ఎనిమిది శాతం కమిషన్, అదనపు రూపాయలకేరకు ఉత్పాదన చేస్తే పది శాతం కమిషన్ లభిస్తుంది.

ఆర్థిక సహాయం లేకుండా మూతబడిన 108 జవుళి మిల్లులను ఈ సంస్థ నిర్వహిస్తున్నది. వాటిలో 97 మిల్లులు ఎనిచేస్తున్నాయి. ఈసంస్థ ఉత్పత్తిచేసే వస్త్రాలను విక్రయించడంలో మధ్యవర్తుల ప్రమేయాన్నివారించడానికి, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు సహాయంచేసి వారిని ఉత్తమ సేల్స్‌మెన్‌గా తయారుచేయడానికి గాను ఈ పథకం చేపట్టారని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ కెట్టీ తెలియచేశారు. విద్యార్థుల తమవుపులు పూర్తి అయిన తరువాత కొందరు విద్యార్థులకు సంస్థలో ఉద్యోగాలు ఇస్తామని ఆయన తెలిపారు.

ఫ్యాన్ భాగాలు



నూతన జాబితాలకు వ్రాయండి.
లిమోఫోన్ టాకింగ్ మెషీన్ అండ్ కంపెనీ
46, గాంధీరోడ్, అహమ్మదాబాద్-1.

పూర్తియౌవనం పొందండి

అత్యంతాధునిక విద్యుత్ పరికరాలతో చికిత్స చేయబడును. నరములలలహీనతకు వెంటనే ప్రఖ్యాతి గాంచిన డా. రాజా ఎం.ఏ. చే సంప్రదించి కొత్త జీవితాన్ని ఆరోగ్యాన్ని పొందండి. అర్జంటు కేసుల విషయంలో 12 గంటల సమయం చాలును వేళలు ఉ॥ 9-00 నుండి రాత్రి 9-30

రాజా డిస్పెన్సరీ
స్టేషన్‌రోడ్, కాచిగూడ, ప్రభాత్‌టాకీస్ పక్క
హైదరాబాద్-27 ఫోన్: 52519

Khan & Sons

మీ లాలిత్యాన్ని లాలించే లాంప్

మా అందమే మీ చందం అవుతుంది!

ది బెంగాల్ ఎలక్ట్రిక్ లాంప్ వర్క్స్ లిమిటెడ్

ఆస్తి హక్కు రద్దుకు లోక్‌సభలో సి.పి.ఐ సభ్యుని అనధికార బిల్లు

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కుల నుంచి ఆస్తి హక్కును తొలగించి, తదనుగుణంగా రాజ్యాంగంలో సవరణ చేయాలనే అనధికార బిల్లును కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ బోగేంద్రయా శుక్రవారం లోక్‌సభలో ప్రతిపాదించారు.

ఆస్తి హక్కుకి రాజ్యాంగం పౌరులకిచ్చిన ఇతర ప్రాథమిక హక్కులన్నిటిని అక్షరదానం చేస్తున్నవని ఆయన వాదించారు.

రాజ్యాంగం 19వ అధికరణలోని "ఆస్తిని సంపాదించడానికి, అట్టిపెట్టుకోడానికి, అమ్మడానికి వీలు కృతిని గాని వ్యాపారాన్నిగాని సాగించడానికి" అనే మాటలు తొలగించాలని ఆయన కోరారు.

ప్రభుత్వోద్యోగాలలో రాజకీయ విధాయాలు ఆధారంగా వివక్షతనూపరాదని 16వ అధికరణంలో స్పష్టంగా పేర్కొనాలని కోరుతూ శ్రీ యూ పరోక్ బిల్లు ప్రతిపాదించారు.

15వ అధికరణంలో ఆర్థికంగా వెనుకబడిన అనే మాటను చేర్చాలని కోరుతూ ఆయన మరొక సవరణబిల్లునుకూడా ప్రతిపాదించారు.

శ్రీ దశరథ్ దేవ్ (సి. పి. ఐ. ఎం.) కొన్ని సవరణలపట్ల హర్షం ప్రకటిస్తూ, సాంఘికవ్యవస్థమారితేతప్ప రాజ్యాంగంలో ఎన్ని సవరణలుచేసినా ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగదన్నారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ బి.ఆర్. భగత్ బిల్లును ప్రతిఘటిస్తూ ఆస్తి హక్కును చిన్నచూపు చూడనిక్కర లేదని, న్యాయంగా సంపాదించిన ఆస్తి, సంపాదించేవాని స్వీయ పరిశ్రమ ఫలితమేకాని మరేమీ కాదని అన్నారు. అలాటి ఆస్తిని కలిగివుండే హక్కు పవిత్రమైన హక్కు అని అలాటి హక్కును రక్షించడం ప్రభుత్వం కర్తవ్యమని అన్నారు.

శ్రీ హీరేన్ ముఖర్జీ (సి.పి.ఐ) శ్రీదేవ్ బిల్లును సమర్థిస్తూ, ప్రభుత్వోద్యోగాల ప్రవేశానికి రాజకీయధాలు ఆధారం కాగూడదన్నారు. రాజకీయ భావాలు ప్రజలపై కని తీర్చుకొనే దృష్టితో ప్రవర్తించరాదని ఆయన అన్నారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం. సి. దగ్గే బిల్లును ప్రతిఘటించారు. శ్రీ కిరణ్‌దత్తా (సి.పి.ఐ(ఎం)) సమర్థిస్తూ, ఆస్తి హక్కును తొలగించాలని, కాపిటలిజాన్ని ధ్వంసం చేయాలని అన్నారు.

శ్రీ దేవ్ ప్రతిపాదించిన బిల్లు ప్రస్తుత పరిస్థితిలో అతిరజాకీయకంకాదని శ్రీ ఆర్.డి. నింబాల్కర్ (కాం) అన్నారు. ప్రస్తుతం చేయవలసిందేమిటంటే, ఆస్తిపాస్తులను గురించి ప్రజలు లెక్కచేయని పరిస్థితిని కల్పించడమని ఆయన అన్నారు.

రాజ్యాంగం సాంఘికార్థిక పరిణామ కల్పనకు అడ్డు తగిలేట్లయితే, దానిని మార్చక తప్పదని శ్రీ నక్ హెల్కపూర్ అన్నారు.

ఈ బిల్లుపై చర్చ పూర్తికాలేదు.

చక్కెర పరిశ్రమ ఆధునీకరణకు త్వరలో చర్యలు

షానవాజ్‌ఖాన్ ప్రకటన

లక్నో, మార్చి 15 (సమాచార్)

దేశంలో చక్కెర పరిశ్రమ ఆధునికరణకుద్దేశించిన కొన్ని సబ్సిడీలను చర్యలను ప్రభుత్వం త్వరలో చేపట్టనున్నదని కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్ గురువారం ఇక్కడ వెల్లడించారు.

భార్గవ కమిషన్ సమర్పించిన నివేదికను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ఈ చర్యలు తీసుకొనగలదని ఆయన అన్నారు. దేశంలో చక్కెర ఉత్పత్తి క్రమంగా పెరుగుతున్నదని ఎగుమతికూడా బాగా పెరగగలదని శ్రీ ఖాన్ పేర్కొన్నారు.

చక్కెరపరిశ్రమ జాతీయకరణ దిశలవారీగా జరిగవచ్చునని మంత్రి చెప్పారు. జాతీయకరణకు వ్యతిరేకంగా రాజకీయమైన పత్రికలు ఏవైనా వున్నాయా అని విలేకరులు ప్రశ్నించినపుడు అటువంటి పత్రికలకు ప్రభుత్వం లొంగదని ఆయన స్పష్టం చేశారు.

లిబియానుండి ఈజిప్టు పౌరుల బహిష్కరణ

కైరో మార్చి 15 (రాయిటర్)

ఈజిప్టులో పిడ్రోహ చర్యలలో పాల్గొన్నారనే అనుమానంతో ఈజిప్టు ప్రభుత్వం 27 మంది లిబియా పౌరులను అరెస్టుచేసి నందుకు ప్రతీకారంగా లిబియాలో వున్న మూడు వేలమంది ఈజిప్టు పౌరులను బహిష్కరిస్తూ లిబియా వాయుకూడు గిడ్డ పీ ఉత్తరువు చేశారు.

వీరిలో 300 మంది ఈజిప్టు పౌరులు అప్పుడేలిబియాసరిహద్దులో విడిపోల్లంచేరారు

హిందీ బోధనకై రాష్ట్రంలో సాలుకు 3 కోట్ల వ్యయం

మండలి కృష్ణారావు వివరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15

రాష్ట్ర ప్రభుత్వం ఏటా హిందీబోధనకై మూడుకోట్ల రూపాయలు వెచ్చిస్తున్నదని రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు చెప్పారు. బోధనలో సాధన మందిర్ హైస్కూలుకు ప్రభుత్వం తప్పనిసరిగా నిధులను విడుదల చేస్తుందనీ, స్కూలుకు శాశ్వత గుర్తింపు విద్యాలయ హోదాయనే పరిశీలన ఇరుపక్షముందనీ ఆయన చెప్పారు. పాఠశాల వార్షికోత్సవం సభలో ఇటీవల ఆయన ప్రసంగించారు. సభలో ఎల్లిక్ సర్వీస్ కమిషన్ సభ్యుడు శ్రీ టి. వి. నారాయణ ఒక సావనీరును విడుదల చేశారు. పాఠశాల పోషకుడు శ్రీ పారస్‌ఖాన్ తొలుత సభికులకు స్వాగతం చెప్పారు. పాఠశాల కార్యదర్శి, కరస్పాండెంట్ శ్రీ ఆర్. సాయన్న ని వేదికను సమర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయు శ్రీ యు. ప్రభిదాస్, మేనేజింగ్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎం. ఎల్. ఎన్. రెడ్డి అధ్యక్షత వహించారు.

రొడీషియాలో అఫ్రికన్ల పాలనకై సాయుధ పోరాటం

జాంబియా అధ్యక్షుని హెచ్చరిక

లుకాసా, మార్చి 15 (రాయిటర్)

రొడీషియాలో ఆఫ్రికన్లు అధికారం చేపట్టడానికి ఇప్పుడు సాయుధ పోరాటమే అవసరమని జాంబియాఅధ్యక్షుడు కెన్నెత్ కవుండా ఇటీవల ఉద్ఘాటించారు.

జుపాకాకు 160 కిలోమీటర్ల దూరాన గల కాబ్వే వద్ద సైనిక దళాలనుద్దేశించి ప్రసంగించినపుడు ఆయన పై విధంగా అన్నారు. ఆఫ్రికన్లకు సమానస్థాయి పూర్తుగా అధికారాన్ని దత్తంచేయాలని తమ ప్రభుత్వం చేసిన అభ్యర్థనను రొడీషియా శ్వేతజాతి పాలకులు తిరస్కరించినందున ఇప్పుడు సాయుధ పోరాటమే శరణ్యమని ఆయన పేర్కొన్నారు.

విమాన ప్రమాదంలో 120 మంది మరణం

మాస్కో, మార్చి 15 (రాయిటర్)

మాస్కోనుండి యెరెవాన్ వెళుతున్న ప్రయాణీకుల విమానానికి గత వారం జరిగిన ప్రమాదంలో, విమానంలోని 120 మంది ప్రయాణీకులు మరణించారని ఆర్మేనియానుండి వెలువడే 'కమ్యూనిస్ట్' వార్తా పత్రికలో ప్రకటించారు.

గ్రామీణాభివృద్ధికి కేంద్ర విద్యామంత్రి కొత్త పథకం

మద్రాసు, మార్చి 15 (సమాచార్)

గ్రామీణాభివృద్ధికి ఒక నూతన కార్యక్రమాన్ని చేపట్టాలని, అయితే లోగడ పాల్గొన పొరపాట్లు పునరావృతం కాకుండా జాగ్రత్త వహించాలని, కేంద్ర విద్యా సాంఘిక సంక్షేమ శాఖల మంత్రి ప్రొఫెసర్ నూరుల్‌హసన్ కోరారు.

ఈ అభివృద్ధి సమగ్రమైనదిగా ఉండాలని శాస్త్ర సాంకేతిక రంగాలకు ముఖ్య స్థానం ఇవ్వాలని ఇక్కడ నగర పరిసరాలలోగల నారాయణపురంపల్లి నెలకొల్పుతున్న గ్రామీణాభివృద్ధి కేంద్రానికి నిన్న ప్రారంభోత్సవం జరుపుతూ ఆయన అన్నారు. ఈ కేంద్రాన్ని మద్రాసులోని భారతీయ సాంకేతిక శాస్త్ర సంస్థ నిర్వహిస్తున్నది.

అధికార వికేంద్రీకరణ, కార్యక్రమాల వికేంద్రీకరణ కావాలనివాదించడం కాక, స్వయంపోషకశాఖ కింద విద్యార్థుల పథకాలు, కార్యక్రమాలను చేపట్టాలని, ఇట్టికృషికి ప్రజలను సమీకరించడం కాను పైనసూచించిన నూతనకార్యక్రమం ఆశయాలలో ఒకటని ప్రొఫెసర్ హసన్ అన్నారు. ఉత్పత్తికార్యక్రమంలో వివిధ వృత్తులు, సంస్థలమధ్య ప్రస్తుతం గల సంబంధాలలో అవసరమైనమార్పులు చేయాలని, వెనుకబడినతరగతుల ప్రయోజనాలను పరిరక్షించాలని, గ్రామీణ ప్రజలు తమ వయస్సు, పనిచేసే శక్తినిబట్టి అభివృద్ధి కృషిలో పాల్గొనేట్లు చేయాలని, ముఖ్యంగా వ్యవసాయరంగంపై దృష్టి కేంద్రీకరించాలని, వ్యవసాయ పరిశ్రమలను, గృహ కుటీర పరిశ్రమలను అభివృద్ధిపరచాలని, విద్య, వైద్య సౌకర్యాలను విస్తృతపరచాలని, ఉపాధి కల్పనావకాశాలను పెంచగుపరచాలని పై నూతన కార్యక్రమం ప్రతిపాదిస్తున్నట్లు ఆయన వివరించారు.

ఇందుకు రాజకీయ పరమైన మద్దతు, తగు నిధులు అవసరమని ఆయనకోరారు.

మన పనతులను, అంగబలాన్ని పూర్తిగా వినియోగించుకొనే దృష్టితో గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి అమలుపరచాలని ప్రొఫెసర్ హసన్ అన్నారు.

ప్రధాని జాతీయ చిత్ర ప్రదర్శనశాల సందర్శన

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నిన్న హఠాత్తుగా ముందుగాఎట్టి ప్రకటనలేకుండా జాతీయ చిత్ర ప్రదర్శనశాలను సందర్శించారు.

ఆక్కడి ఏర్పాటయిన జర్మన్ ఎక్స్ ప్రెషనిస్టు చిత్రకారుల అపురూప చిత్రాలను ఆమె సుమారు 20 నిముషాలసేపు తిలకించారు.

శ్రీమతి గాంధి వెంట ఆమె కుమారుడు శ్రీరాజీవ్‌గాంధి, కోడలు శ్రీమతిసోనియా గాంధి ఉన్నారు.

విశాఖకు సత్వర తపాలా సర్వీసు

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

మార్చి 16 నగరాల నుండి న్యూఢిల్లీకి ఈ నెల 15వ తేదీనుండి సత్వర తపాలా సర్వీసును ప్రారంభిస్తారు. ఈ సదుపాయం నగరాలలో విశాఖపట్టణం కూడా ఉన్నది. అధికారులు నేడొక ప్రకటనలో ఈసంగతి చెప్పారు.

తెలుగువారు రచించిన రెండు హిందీ గ్రంథాలకు కేంద్రం బహుమతి

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

హిందీయేతర ప్రాంతాలలోని హిందీ మాతృభాషకాని రచయితలను ప్రోత్సహించే పథకం క్రింద కేంద్ర విద్యా, సంస్కృతిశాఖ మంత్రిత్వ శాఖ ఈ సంవత్సరం 16 పుస్తకాలకు దాదాపు 1500 రూపాయల బహుమతి ఇస్తున్నది.

ఈ బహుమతులను 1966 నుంచి ఇస్తున్నారు. తెలుగువారు వ్రాసిన రెండు పుస్తకాలకు ఈ బహుమతులు వచ్చాయి. 1) తెలుగు భారతి-డాక్టర్ సి. విజయరామరెడ్డి 2) హిందీ శాస్త్ర తెలుగూకే ప్రతినిధి కవియోగా తులనాత్మక అధ్యయన-డాక్టర్ ఎన్. సత్యనారాయణ.

రాష్ట్రపతి పాలనకు ఆర్థిక విషయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని వి.బి.రాజు ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15

మన రాజకీయ కార్యకలాపాలలో ఆర్థిక విషయాలకు ఆత్యధిక ప్రాధాన్యతను ఇవ్వవలసిన అవసరాన్ని గురించి అఖిలభారత కాంగ్రెస్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. బి. రాజు ఇక్కడి పాత్రికేయులకు చెప్పారు.

దేశంలో ఆత్యవసర పరిస్థితిని ప్రకటించడంవల్ల ఆత్మపరిశీలన చేసుకునే అవకాశం ప్రజలకు లభించినదని ఆయన చెప్పారు. ముందుగా ఊహించిన విధంగానే ప్రజా జీవనానికి సంబంధించిన అన్నిరంగాలలోను ఆత్యవసర పరిస్థితి క్రమశిక్షణను తీసుకువచ్చినదని శ్రీ వి. బి. రాజు అన్నారు.

"20 అంశాల కార్యక్రమం-అభివృద్ధి వ్యూహం" అన్నఅంశంపై నిన్న శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయంలో జరిగిన చర్చాగోష్ఠికి శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహించారు. అభివృద్ధి వ్యవహారాలకు సంబంధించిన ప్రకారం అధ్యయన సంస్థఆధ్వర్యంలో ఈచర్చాగోష్ఠిజరిగింది.

అభివృద్ధి, సుస్థిరత, సాంఘికరక్షణ, సాంఘిక న్యాయాన్ని సాధించడానికి రాయితీలతో కృషి జరగాలని వి.బి.పి.పి ప్రధాన కార్యదర్శి అభిప్రాయపడ్డారు.

సమావేశంలో అట్టడుగున ఉన్న వర్గాల ప్రజల అభ్యున్నతికై సత్వర చర్యలను గైకొనవలసిన అవసరతను ప్రధాని ఆర్థిక కార్యక్రమం దాటి చేబుతున్నదని ఆయన చెప్పారు.

ఆక్రమ విధానాలద్వారా కూడబెట్టిన సంపదను వెలికి తీయటంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపట్ల ప్రజలు హర్షాన్ని వ్యక్తంచేసినట్లు ఆయనతెలియజేశారు దేశంలో శాంతిక, ఆర్థిక వర్తనను తీసుకురావాలనిన సమయం అన్నదైనదని శ్రీ రాజు పేర్కొన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గౌతమ్ మజుందార్ మాట్లాడుతూ అభివృద్ధి వ్యూహంపై ప్రసంగించారు.

అభివృద్ధి విషయాల అధ్యయన సంస్థ డైరెక్టర్ శ్రీ టి. ఎస్. నారాయణరావు శ్రీ కృష్ణశాస్త్రీకూడా ప్రసంగించారు.

మూలధనకు త్వరగా మళ్లీ మైన పెరుగుదలతో ప్రయోజనం లేదు! అవసరములేదు!

DOL 337 TEL

శక్తి, బలాన్ని పొందండి!

జనవరిన్:. యువ్వనం, బలం, శక్తి పొందుటకు తగిన మందు. మొదటి డోసులోనే నరముల బలహీనతను పోగొట్టి బలమును చేకూర్చును. రు. 40/- అక్ష 10 కోర్సులు. పూర్తి కోర్సు రు. 175/-.

హెర్బ్ జనహార్ శైలే:. అనందమయమైన జీవితం గడపలేని నిరాశావహులకు వ్యాధిగ్రస్తులకు కంటికనిపించని మందు. పూర్తి సుఖము, సంతృప్తిని కల్గిస్తుంది.

తేలా-ఇ-ముసిక్కి లేక అంబారిన్: యూనాని వైద్యవిధానలో అనమూనమైనది. వాడ్య ఉపయోగానికి మాత్రమే. బలహీనతను పోగొట్టుంది. నిషాతి ఇంపోర్-ఇ-ఇషక్‌కు మరియు ఇతర మందులకు సంప్రదించండి.

సంప్రదింపు వేళలు: ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల మధ్య.

బైతుష్ షిఫా యూనాని

ట్రావెలింగ్: హైదరాబాదు, ఆం.ప్ర. ఫోను 44285

భారత ప్రభుత్వ ప్రచురణలకు అధ్యర్థయిజింగ్ రిప్రజెంటేటివ్‌లు

కావలెను

సమాచార మరియు బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వశాఖ పబ్లికేషన్ డివిజన్‌కి ప్రచురణలపై 17 శాతం మరియు 2 మాన్యువల్స్‌కు మూడు సంవత్సరాలపాటు కమీషన్ బేసిస్‌పై అధ్యర్థయిజింగ్ రిప్రజెంటేటివ్‌లు కావలెను. క్రింది తెల్పిన జోనల్ హెడ్ క్వార్టర్లలో కన్సైనీస్. టెలిఫోను సౌకర్యాలు కలిగి, వ్యాపారం మరియు పరిశ్రమలలో ముఖ్యులైన వారితో మంచి సంబంధాలు కలిగి అధ్యర్థయిజింగ్ వ్యాపారంలో ఎస్టాబ్లిష్ అయివున్నట్టి వ్యక్తులు శ్రీ ఎల్. వి. పంపోక్, డిప్యూటీ డైరెక్టర్ (పబ్లికేషన్), పబ్లికేషన్స్ డివిజన్, పాటియాలాహౌస్, న్యూఢిల్లీ-110.001 చిరునామాకు పబ్లికేషన్స్ డివిజన్, న్యూఢిల్లీకి తెలియచేసినట్లుగా రు. 10.00 క్రాస్ట్ పోస్టలు ఆర్డరును పంపుతూ దరఖాస్తు పారం మరియు నిబంధనలకు దరఖాస్తు చేయవచ్చును.

రిప్రజెంటేటివ్‌ల హెడ్ క్వార్టర్లు

హెడ్‌క్వార్టర్లు	రాష్ట్రాలు
1. ఢిల్లీ	— ఢిల్లీ, హర్యానా, ఉత్తర్‌ప్రదేశ్ మరియు రాజస్థాన్.
2. చండీగర్ లేక జలంధర్	— పంజాబ్, జమ్మూ అండ్ కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్, మరియు యూనియన్ టెరిటరీ ఆఫ్ చండీగర్.
3. అహమ్మదాబాదు	— గుజరాత్
4. హైదరాబాదు	— ఆంధ్రప్రదేశ్
5. కలకత్తా	— పశ్చిమబెంగాల్, బీహార్ మరియు ఒరిస్సా.
6. గౌహతి	— అస్సాం, నాగాలాండ్, మణిపూర్, త్రిపుర, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్ మరియు మిజోరామ్.

గతంలో దరఖాస్తు చేసినవారు తిరిగి దరఖాస్తుచేయ నవసరంలేదు. ఎన్నుకోబడిన దరఖాస్తుదార్లు గ్యారంటీగల వ్యాపారానికి సెక్యూరిటీ డిపాజిట్‌ను చెల్లించాలి.

పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు పంపుకొనుటకు ఆఖరు తేది 1976 ఏప్రిల్ 15

(DAVP-571(32)/75)

హిందీలో పుస్తకాలకు బహుమతులు

హిందీగాక ఇతర భాష మీ మాతృభాష అయినా హిందీలో మీరు రచనలు చేశారా?

కేంద్ర హిందీ డైరెక్టరేట్ నిర్వహించే సాహిత్య పోటీలో పాల్గొనండి

పుస్తకం తరహా

సాహిత్యం (నవలు, నాటకం, స్మృతి పథాలు, పర్యటన విషయాలు, వ్యాసాలు, పద్యముతోసహా) లలిత కళలు అండ్ హ్యూమానిటీస్, సైన్సెస్, సోషియల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ లేదా ప్రమాణ బద్ధమయిన పుస్తకం తర్జుమా (తర్జుమా హక్కులుపొందినతర్వాత)

షరతులు, నిబంధనలు

రచయిత భారతీయులై ఉండాలి, ఏదయినా జాతీయ లేదా అంతర్జాతీయ పోటీలో ఇదివరకే బహుమతి పొందిన పుస్తకాన్ని పోటీకి పంపకూడదు. గతఅయిదు సంవత్సరాలలో ఈ పథకం క్రింద బహుమతి పొందిన రచయిత కూడా ఈ పోటీలో పాల్గొన కూడదు.

ఆఖరు తేదీ 31 మార్చి 1976

వివరాలకు, ప్రాస్పెక్టుమీరికివ్రాయండి

అసిస్టెంట్ డైరెక్టర్ (ఎక్స్‌టెన్షన్ ప్రోగ్రామ్) సెంట్రల్ హిందీడైరెక్టరేట్, మినిస్ట్రీఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ సోషియల్ వెల్‌ఫేర్, వెస్ట్‌బ్లాక్ 7, ఆర్.కె. పురమ్ న్యూఢిల్లీ- 110 022

బహుమతులు

ఒక్కొక్కటి రు. 1500 వంతున పదహారు నగదు బహుమతులు, ఒక సర్టిఫికేటు

dasp 73/634

ఆకాశవాణి

బుధవారం 17-3-1976
శక 1897 ఫాల్గుణ 27

హైదరాబాద్-ఎ

ప్రసారము - 1

ఉ॥ 6-00 వందేమాతరం, 6-02 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సుప్రభాతకాలు 6-45 పాలెంపసులు 6-55 కొత్తపాట 7-15 జానపద గేయాలు 7-30 చిత్రసీమ 8-25 జిల్లా సమాచార లేఖ 8-30 అమృతవల్లి సుందరం; గానం 9-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

ప్రసారము. 2

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 అమృతవల్లి సుందరం; గానం 12-20 హిందీపాఠం 12-40 కార్మికుల కార్యక్రమం 1-00 చిత్రసీమ 1-20 పాడి-పంట, వాతావరణ సూచన 1-30 మహిళా సమాజం 2-10 ప్రసార సమాప్తి.

వ్రసారము - 3

సా॥ 5-30 సంగీతశిక్షణ (విజయవాడ నుండి) 5-45 అమృతవల్లి సుందరం; గానం 6-05 స్థానిక ప్రకటనలు 6-30 గ్రామసీమలు 6-55 మాటా-మంతి 7-15 ఇల్లు-వాకిలి 7-45 వార్తావాహిని 8-00 మీడుకోరిన పాటలు 8-30 ప్రాదేశికవార్తలు గోల్కొండకోట; ప్రసంగం 8-45 పోలో పాటలు 9-30 వాద్యగోష్ఠి 9-45 విజ్ఞాన సాంకేతిక శాస్త్రములు-సంగీత కార్యక్రమము 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - బి

ప్రసారము - 1

ఉ॥ 6-30 వందేమాతరం, మంగళధ్వని. కార్యక్రమ వివరణ 6-40 ఈశ్వర అల్లా తేరేనామ్ 6-55 పిల్లగానే 8-30 ప్రసారసమాప్తి.

వ్రసారము - 2

మ॥ 1-45 వాద్య సంగీత 2-00 శాస్త్రీయసంగీత 2-20 పిల్లగానే 2-30 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాద్యసంగీత 3-02 ప్రసార సమాప్తి.

వ్రసారము - 3

రా॥ 8-05 కన్నడ కార్యక్రమం 8-35 ప్రాదేశిక సంగీత 9-00 పండిట్ రవిశంకర్: సితార్ 9-30 నైరంగ్ 10-30 ప్రసార సమాప్తి.

యువవాణి

ఉ॥ 7-00 కార్యక్రమవివరణ, వాద్య సంగీతం 7-05 సీ. వాసంతి: గానం 7-20 విశ్వవిద్యాలయ విద్యార్థులకు 7-50 తరుణ తరంగిణి 8-30 గజ్జెల, పిల్లగానే.

సా॥ 5-30 కదంబ కార్యక్రమం (ఉర్దూ) 6-10 కర్ణాటక సంగీతపు 7-05 ఇంద్రధనస్సు కల్పవల్లి.

విజయవాడ

ప్రసారము - 1

ఉ॥ 6-00 వందేమాతరం, ఉభోదయం. ప్రసారి విశేషాలు 6-10 భక్తిరంజని 6-45 సూర్కిముకావళి 6-50 పాలెం పసులు 7-15 జానపద గేయాలు 7-30 వార్తా వ్యాఖ్య 7-40 సాహిత్య సుధ 7-45 చిత్రతరంగిణి 8-25 జిల్లా సమాచార లేఖ 8-30 ఎస్. ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి: గానం 9-00 ప్రసార సమాప్తి.

ప్రసారము. 2

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు 12-05 ఎస్. ప్రభాకరకృష్ణమూర్తిశాస్త్రిగానం 12-40 కార్మికులకార్యక్రమం 1-00 పాన్నా పాడి 1-05 చిత్రతరంగిణి 1-20 పశుపెంపకం 1-30 మహిళాసమాజం; శ్రీలకార్యక్రమం 2-10 కల్పలత: శ్రోతలు కోరిన పాటలు 2-30 ప్రసార సమాప్తి.

ప్రసారము - 3

సా॥ 5-30 సంగీత శిక్షణ (సీనియర్లకు) 5-45 లలితసంగీతం 6-05 కబుర్లు 6-25 స్థానిక ప్రకటనలు 6-30 యువవాణి 7-00 మార్కెట్ ధరలు. వాతావరణం 7-15 వంట నేర్చుకోండి. 7-45 వార్తావాహిని 8-00 ఉభయకుశలోపరి 8-15 సీతాపతిగారి సంసారం 8-25 రవ మాధురి 8-30 వాద్యబృందం 9-30 లలిత సంగీతం 9-45 విజ్ఞాన సాంకేతికశాస్త్రాలు 10-30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

ప్రసారము - 1

ఉ॥ 6-00 వందేమాతరం, ఉభోదయం 6-05 భక్తిరంజని 6-40 ప్రసార విశేషాలు 6-45 సూర్కిముకావళి 7-45 మధురిమ.

ప్రసారము - 2

మ॥ 12-05 మధుమంజరి 1-05 దిండిగల్ ఎస్. పి. నటరాజన్ వేణువు 1-14 వాతావరణ సూచన (1.2 ప్రసారాలలో మిగిలా కార్యక్రమాలు విజయవాడ వలె).

వ్రసారము - 3

సా॥ 5-45 లలిత సంగీతం 6-05 స్థానికప్రకటనలు. 6-25 ప్రసారవిశేషాలు. ధరలు వాతావరణం 6-55 ఉషఃకాంతులు 8-00 రాగలహరి 9-30 విలయవిద్వాంసులచే వాద్యబృందం 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. (మిగిలా కార్యక్రమాలు హైదరాబాదు వలె).

కడప

ప్రసారము - 1

ఉ॥ 6-00 వందేమాతరం, 6-02 సుప్రభాతం. కార్యక్రమ వివరణ 6-10 భక్తిరంజని 6-40 సుప్రభాతకాలు 7-30 కర్ణాటక సంగీతం. 8-30 చిత్రమంజరి

ప్రసారము - 2

మ॥ 12-05 చిత్రలహరి 1-00 సంగీతామృతం.

ప్రసారము - 3

సా॥ 5-45 ప్రాంతీయ సంగీతం 6-05 స్థానిక ప్రకటనలు 6-30 రాయలసీమ ధరలు. వాతావరణం 8-00 అలరుచి (కోరిన కోరిన పాటలు) 9-45 విజ్ఞాన. సాంకేతిక శాస్త్రములు (మిగిలా కార్యక్రమాలు హైదరాబాద్ వలె)

విశాఖపట్టణం నేవీ కాలేజీ ప్రారంభం

విశాఖపట్టణం, మార్చి 15 (సమాచార్)

విశాఖపట్టణం నేవీ కాలేజీ ప్రారంభోత్సవం నిన్న జరిగింది. ఈ కాలేజీ ప్రారంభోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో నేవీ చీఫ్ అడ్మిరల్ ఎస్. ఎం. నందా ప్రసంగించారు. ఈ కాలేజీ ప్రారంభోత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి. అబ్రహాం అధ్యక్షత వహించారు.

ఆకాశవాణి ఉద్యోగి మృతి

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

ఆకాశవాణి ఉద్యోగి శ్రీ ఎ. ఎస్. ఆనంద్ ఆదివారం ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 50 సంవత్సరాలు. ఆయన భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన భౌతికకాయం సోమవారం ఉదయం 10 గంటలకు లోధీ రోడ్ శ్మశానవాటికలో దహనం చేయబడుతుంది.

వచ్చేయేడు రక్షణవ్యయం 134 కోట్లమేర హెచ్చింపు

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

భారతదేశ రక్షణవ్యయం 1976-77లో 2544 కోట్లరూ పాయలు ఉంటుంది. వర్తమాన ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌లో నమోదయిన అంచనా వ్యయంకన్నా ఇది 134 కోట్లు ఎక్కువ.

ఇందులో ఏజెంట్ సైన్యానికి 1649 కోట్ల 85 లక్షలు, నౌకా దళానికి 188 కోట్ల 22 లక్షలు, వైమానికదళానికి 511 కోట్ల 72 లక్షలు కేటాయించారు.

రక్షణ సిబ్బంది పింఛన్లకు 114 కోట్ల 87లక్షలు ఖర్చవుతుందని అంచనా వేసారు.

భారత విద్యుత్ పరికరాల సంస్థకు 260 లక్షల రుణం, కలకత్తాలోని గార్డెన్ రీచ్ వర్క్‌షాప్‌కు 6 కోట్లరుణం అల్లానే సోవా సిపియార్డ్, ప్రాగాటూల్స్, మిశ్రధాతునిగామ్ సంస్థలకు ఇవ్వనున్నరుణాలు కూడా ఈ మొత్తంలో చేరి ఉన్నాయి.

వర్తమాన ఆర్థిక సంవత్సరంలో రక్షణ వ్యయం మొదట అంచనా వేసిన దానికన్నా 186 కోట్లు ఎక్కువయింది. సిబ్బంది కరువు భత్యం పెంచడమే ఇందుకు ప్రధాన కారణం.

సూర్యాపేట సమతివాలుగవ తరగతి సిబ్బంది సంఘం

(ఆంధ్రభూమి విలేకరి)

సూర్యాపేట, మార్చి 15

నల్లగొండజిల్లా వంచాతీ సమితి ఉద్యోగుల సంఘ అధ్యక్షులు శ్రీ సి. హెచ్. గురుమూర్తి అధ్యక్షతన సూర్యాపేట సమితి శాఖగల తరగతి సర్వసభ్య సమావేశం సమితి కార్యాలయములో ఇటీవల జరిగినది.

ఈ సంఘానికి జిల్లా శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ యం. లక్ష్మయ్య శాఖాకే సమితి కార్యాలయ సిబ్బంది ఎన్నికలు నిర్వహించారు. ఈదిగువ కార్యవర్గమును 1975-76 సంవత్సరానికి ఎన్నికైనట్లు ప్రకటించారు.

అధ్యక్షులు శ్రీ బి. హరి ఉపాధ్యక్షులు శ్రీ పి. రామలు కార్యదర్శి శ్రీ యం. సత్యయ్య సంయుక్త కార్యదర్శి శ్రీ. శ్రీ కోశాధికారిగా శ్రీ యం. డి. దావుద్ ఖాన్.

రహత్

రోజూ ఉదయం 11-00 గం.

పసిడి మనసులు

తా. కోటన్‌బాబు, ఆరుగ.

ఉచిత సలహా

డిప్లొమా కాలేజీ గింకో బ్యాచులు, పరీక్షలు బలహీనత మరియు సెక్స్ సమస్యలకు డాక్టర్ ఎస్.కె.ఎం. చౌదరిని సంప్రదించి వారి చికిత్సను పొంది పరిపూర్ణ జీవితాన్ని ఆనందించండి!

మోడరన్ క్లినిక్

సికింద్రాబాద్ ఎదురు, గాంధీగూడ, హైదరాబాద్

పోస్టు బాక్స్, హోలీఫుడ్ రెస్టారెంట్ పనివేళలు: ఉదయం 9 నుండి 1 గంట, సాయంత్రం 4నుండి రాత్రి 8గంటలవరకు ఆదివారాలు తెరిచే వుంటుంది.

12-3-76 వ తేదీ నుండి

కన్పించుటలేదు

పిల్లవాడు 16 సంవత్సరాలు, ఎత్తు 5'.4''. సలుపువాయ, సన్నగావుంటుంది మీదానికి తెల్లచొక్కా మీద నీలిరంగు గోడుసు, ప్రతిపిల్లవాడు నాలుగు ఎర్ర రాళ్ళతో పొదగబడిన పిల్లిలాకెట్ ఎరిచినది. ఈమె ఆచూకీని తెలుపు చదువరులకు తెల్పినవారికి తగిన బహుమతి ఇస్తామని ప్రియమైన లక్ష్మీబాయి, పెంబనే ఇంటికి తిరిగినా. మీ అమ్మ మరియు అయ్యపై వున్నది. అందరూ దిగులుతో వున్నారు.

చిరునామా:- కె. ఎస్. పాల్ మజీ. 166, నెహ్రూనగర్, సికింద్రాబాద్.26. టెలిఫోను నెం: 78031

రాష్ట్రంలో ఆలుగడ్డ ఉత్పత్తి 29 శాతం తగ్గుదల

హైదరాబాద్, మార్చి 15 (సమాచార్)

వర్తమాన సంవత్సరంలో రాష్ట్రంలో 867 హెక్టార్లలో బంగాళాదుంప పంట వేశారు. క్రితం సంవత్సరం 456 హెక్టార్లలో ఈ పంట వేశారు. బంగాళాదుంప వేయ్యం చేసే భూమి విస్తీర్ణం 20 శాతం తగ్గింది. రాష్ట్రంలో ఆలుగడ్డను విశాఖపట్టణం, చిత్తూరు, హైదరాబాద్, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలలో పండిస్తారు. వర్తమాన సంవత్సరంలో 602 టన్నుల ఆలుగడ్డ ఉత్పత్తి అయింది. క్రితం సంవత్సరం 849 టన్నుల పంట పండింది. ఈ విధంగా ఉత్పత్తి 29 శాతం తగ్గింది.

20వ భారత ప్రతినిధివర్గం నేపాల్ సందర్శన

న్యూఢిల్లీ మార్చి 15 (సమాచార్)

నేపాల్‌లోకలిసి ఉమ్మడిగా జలవిద్యుత్ పథకాలు, నదీజలవివాదం, పిటిపాటుదల పథకాలు చేపట్టే విషయం చర్చించేందుకు త్వరలో 20వ తేదీన ఒక ప్రతినిధి వర్గం నేపాల్ వెళ్ళగలదని లోక్‌సభలో నేడు పిటిపాటుదల శాఖ ఉపమంత్రి శ్రీ కె. ఎస్. సింగ్ చెప్పారు. ఈ పథకాలు చేపట్టడానికిగల అవకాశాలను గురించి ఈ ప్రతినిధివర్గం దర్యాప్తుచేయగలదని ఆయన తెలియజేశారు.

నేపాల్ ప్రధాని భారతదేశ సందర్శనకు వచ్చినప్పుడుకూడా ఈ విషయాలను చర్చించనున్నట్లు శ్రీ సింగ్ తెలిపారు.

బోధన్ తాలూకాలో వరి పైరుకు దోమకాటు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, మార్చి 15

బోధన్ తాలూకాలో కొన్ని గ్రామాలలో వరి పైరుకు దోమకాటు రోగం తగిలిందని, రైతులు వెంటనే వ్యవసాయశాఖ అధికారులను కలుసుకొని వారితో సహాయం అర్థించాలని, తీవ్ర సంహార మందులు తక్కువ ధరలో సిగారెట్లపై ఇంకాలను తగ్గించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు.

1976-77వ సంవత్సరపు సాధారణ బడ్జెట్ ఉత్పత్తికి ప్రాధాన్యత నిచ్చే బడ్జెట్ అని, పారిశ్రామిక శాంతిని నెలకొల్పే బడ్జెట్ అని తమిళనాడులోని వ్యాపార, పారిశ్రామిక వర్గాలు హర్షాన్ని వ్యక్తం చేశాయి.

కార్మిక వర్గానికి ఉచిత వీమా పథకాన్ని ప్రకటించడం పట్ల ఐ. ఎన్. టి. యు. సి నాయకుడు శ్రీ జి. రామానుజం హర్షాన్ని వ్యక్తం చేశారు.

సబర్మతిలో హర్షం

అహమ్మదాబాద్, మార్చి 15

కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలపై వాణిజ్య వేత్తలతో సహా గుజరాత్‌లోని అన్నివర్గాలకు చెందిన ప్రజలు హర్షాన్ని వ్యక్తం చేశారు.

ఇది వాస్తవికమైన బడ్జెట్ అని గుజరాత్ వాణిజ్య, పారిశ్రామిక మండలి అధ్యక్షులు శ్రీ పోపట్‌లాల్ హర్షాన్ని వ్యక్తం చేయగా ఉత్పత్తి ప్రాధాన్యంతో కూడుకున్న బడ్జెట్ అని గుజరాత్ మాజీ ఆర్థిక మంత్రి ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు శ్రీ జస్వంత్ మెహతా అన్నారు.

1976-77వ సంవత్సరపు సాధారణ బడ్జెట్ పెట్టుబడులను అధికంచేయడానికి, ఉత్పత్తిని పెంచడానికి ఉద్దేశించినబడ్జెట్ అని తమిళనాడు వస్త్ర మిల్లుల సమాఖ్య అభివర్ణించింది.

మహారాష్ట్ర వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ డి. జి. దోషీకూడా బడ్జెట్ ప్రతిపాదనలకు హర్షాన్ని ప్రకటించారు.

వరంగల్ పట్టణ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15

నలుగురిమంది సభ్యులతో వరంగల్ పట్టణ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ వి. వెంకటనారాయణ నామినేట్ చేశారు.

ఈ కమిటీకి గాజుల జగన్నాథ్ అధ్యక్షులు. వరంగల్ నాగభూషణరావు ప్రధాన కార్యదర్శి గోపికిషన్ లాహోటి అడ్వకేట్ ఎస్. వరదరాజు ఉపాధ్యక్షులు.

బ్రిటిష్ హైకమిషనర్ నగరానికి రాక

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15

బ్రిటిష్ హైకమిషనర్ సర్ మైకేల్ వాకర్ దంపతులు నాలుగు రోజులపాటు నగరసందర్శనవిమిత్తం నేడు లండనుండి ఇక్కడకు వచ్చారు.

ఆయన ఇక్కడ ఉన్న కాలంలో ముఖ్యమంత్రితో చర్చిస్తారు. బ్రిటిష్ ప్రభుత్వం సహాయం చేయనున్న నాగార్జున ఫెర్టిలైజర్స్ సంస్థవారితో కూడా ఆయన చర్చిస్తారు.

మెట్టవంశాల పరిశోధన కేంద్రం (ఇక్రిసాట్), సోలార్ ఇంగ్ మ్యూజియం సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీషు లను సందర్శించింది. సింకింద్రాబాద్ కంటోన్మెంట్‌లో ప్రసంగించిన అనంతరం 13వ తేదీన ఆయన బెంగుళూరు బయలు దేరివెళతారు.

చారిత్రక దుర్గాలనుండి అంచెలవారీగా సైన్యంఖాళీ

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

ఆగ్రా, అలహాబాద్, ఢిల్లీలలోని చరిత్ర ప్రసిద్ధమైన కోటలలో ప్రస్తుతం సైన్యం మకాంజేసిన భాగాలను భారత సర్వేక్షణశాఖ అంచెలవారీగా స్వాధీనం చేసుకొని భద్రపరుస్తుందని విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్‌హసన్ పేరు లోక్‌సభలో శ్రీ రామావతార్ శాస్త్రి ప్రశ్నకు వ్రాతమూలకంగా ఇచ్చిన సమాధానంలో తెలిపారు.

సైన్యం అధికారులు అంచెలవారీగా ఆగ్రా ఎర్రకోటలో భాగాలను ఖాళీ చేయడానికి కార్యక్రమాలు సిద్ధపరచారని, వీటిలో ఒకటి అమలు అవుతున్నదని ఆ సమాధానంలో ఆయన తెలిపారు.

ఆ కోటలలో సైన్యం లాంఛనంగా ఉండడం అవసరమయినభాగాలమాత్రం సంరక్షణశాఖ వదలివెడుతుందని ఆయన తెలిపారు.



మార్చి 15 వ తేదీన ఉస్మానియా విశ్వవిద్యాలయం పట్టభద్రుల సుద్దేశించి స్నాతకోపన్యాసమిస్తున్న ముఖ్యమంత్రి వెంగళరావు ఆయనతోబాటు విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్, గవర్నర్ మరియు వైస్‌చాన్సలర్ శ్రీ పి. జగన్మోహనరెడ్డి గార్లను ఈ చిత్రంలో చూడవచ్చు.

ప్రస్తుత దేశావసరాలకు అనుగుణమైన విద్యావిధానం ఆవశ్యకత

ఉస్మానియా స్నాతకోత్సవ సభలో ముఖ్యమంత్రి వెంగళరావు సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15

ప్రస్తుతం సాంకేతికపరమైన కోర్సులకు, వృత్తిప్రాధాన్యంగల కోర్సులకు ఎక్కువ ప్రాముఖ్యతకలదని, కనుక వివిధ కోర్సులకు సంబంధించి ఏ రంగంలో ఎందరు అవసరమనే దానిని విద్యారంగం దృష్టిలో ఉంచుకొనాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అన్నారు.

బ్రిటిషువారి నుండి మనకు వారసత్వంగా వచ్చిన విద్యావిధానంవల్ల విజ్ఞాన పరమైన ప్రయోజనాలు చేకూరినప్పటికీ ఈ విద్య అనేకు ఉద్యోగులను ఉత్పత్తి చేయడానికే ప్రధానంగా పనికివస్తున్నదని మన అవసరాలకు పనికివచ్చే విద్యావిధానాన్ని రూపొందించుకొనడానికి ఈ పాతికేళ్లుగా సాగుతున్న ప్రయత్నం త్వరగా సఫలమయ్యేందుకు గట్టికృషి అవసరమని, నేడిక్కడ ఉస్మానియా యూనివర్శిటీ స్నాతకోత్సవ సభలో స్నాతకోపన్యాసం చేస్తూ అన్నారు.

ఉన్నతవిద్యావిధానం ఏ విధంగా ఉన్నప్పటికీ విద్యార్థులలో విజ్ఞానతృష్ణను పెంచడం దాని మౌలికలక్ష్యం కావాలని ముఖ్యమంత్రి అంటూ విద్యారంగానికి సంబంధించిన వ్యవహారాలు చూచేవారు ఉపాధ్యాయులు. విద్యార్థులుచేసే కృషిపై ఈ లక్ష్యసాధన ఆధారపడివుందని హెచ్చరించారు. విద్యావిలువలు క్షీణించడానికి కారణం సాధారణంగా ఉపాధ్యాయుల కృషిలోపించడమేనని ఆయన అన్నారు.

తర్వాత యూనివర్శిటీనుండి కొత్తగా పట్టభద్రులయినవారికి గవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా డిగ్రీసర్టిఫికేట్లు అందచేశారు. ఎక్కువ మార్కులు పొందినవారికి స్వర్ణపతకాలు బహూకరించారు.

కొత్త కోర్సులు

నిజామాబాద్, కరీంనగర్, ఖమ్మం, కరీంనగర్‌లలో 1976-77 నుండి వృత్తిప్రాధాన్యంగల కోర్సులనుప్రారంభించనున్నట్లువైస్ చాన్సలర్ శ్రీ పి. జగన్మోహనరెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు.

అయితే ఇవి ప్రస్తుతం హైదరాబాద్, వరంగల్‌లలోగల కోర్సుల మాదిరిగా ఉండవని ఆయన అన్నారు. ఉదాహరణకు పై మూడుచోట్ల వ్యవసాయ పరిశ్రమలు, టూరిస్టుశాస్త్రం, ఇనిమ శాస్త్రం, గనుల శాస్త్రం, ఇంజనీరింగ్ ఫిజిక్స్, మత్స్య పారిశ్రామిక శాస్త్రం వంటివి ప్రవేశపెడతామని ఆయన చెప్పారు.

గ్రామీణావసరాలకు తగిన కోర్సులు ప్రారంభించడం వలనిందిగా తమను యు. జి. సి. కొన్నాళ్ళక్రితం కోరిందనీ, అందుకు అనుగుణంగా అట్టి కోర్సులను గ్రామీణ ప్రాంతాలలోని కాలేజీలలో ప్రవేశపెట్టనున్నామనిఆయనతెలియజేసారు

ఉద్యోగ ప్రాధాన్యంగల కోర్సులు ప్రవేశపెట్టి 5 వేలమందిని చేర్చుకొన్నట్లయితే కరెస్పాండెన్స్‌కోర్సుల ప్రారంభానికి యు. జి. సి. సమ్మతించిందని శ్రీ రెడ్డి చెప్పారు.

బొగ్గు గనిలో కార్మికుని మృతి

అసన్‌సోల్, మార్చి 15 (సమాచార్)

ఇక్కడికి సమీపంలోని శతదంగా బొగ్గుగనిలో గతరాత్రి సంభవించిన ఒక ప్రమాదంలో కార్మికుడొకడు మృతి చెందినట్లు గనుల భద్రతాసమాహారాలప్రాంతీయ డైరెక్టరు ప్రకటించారు.

రెండు బొగ్గు పిల్లరుమధ్య ఇరుక్కుపోయిన పలకతగిలి అతను తుదిశ్వాస విడిచినట్లు తెలియజేసారు.

రచయితలకు రాయితీలు

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

వృత్తిద్వారా స్థిరమైన ఆదాయాన్ని ఆర్జించుకోలేని రచయితలు, నాటక కళాకారులు, సంగీతకారులు నటులకు బడ్జెట్ ప్రతిపాదనలో మంత్రి పన్ను రాయితీలను ప్రకటించారు.

ఎక్కువ ఆర్జించిన సంవత్సరంలో ఎక్కువ పన్ను చెల్లించవలసిన అవసరం లేకుండా జీవితమా, మృదువు లేటివ్‌డిపాజిట్లు, ప్రావిడెంట్ ఫండ్‌లో సొమ్ము మదుపు పెట్టడం ద్వారా ఆదాయం తక్కువఉండే కాలాని కొవంకొంత మినహాయించుకోడానికి ఇప్పుడు కూడా వీల్పాటు ఉంది. అయితే అలా మదుపుపెటడానికి వీలైన మొత్తం 25 వేలకు పెంచారు. ఈ పరిమితిని ఆర్థికమంత్రి ఇప్పుడు 50 వేల వరకు పెంచదలచారు.

మెట్‌పల్లి ఖాదీగ్రామోద్యోగ కార్యకర్తల సంఘం

మెట్‌పల్లి, మార్చి 15

స్థానిక ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన కార్యకర్తల సంఘ కార్యవర్గం ఎన్నికలు ఇటీవల జరిగాయి. అధ్యక్షుడు శ్రీ కె. నారాయణ. ఉపాధ్యక్షుడు శ్రీ పి. బాబూరావు సదస్య కార్యదర్శి శ్రీ బి. వీరకుమార్ సంయుక్త కార్యదర్శి శ్రీ జి. వెంకటేశం, కోశాధికారి శ్రీ జి. వెంకటయ్య మరో ఏడ్వురుగు మంది కార్యవర్గ సభ్యులు ఎన్నికైనారు.

జీవకారుణ్యదృష్టితో వృద్ధులకు అనాథలకు ఆశ్రయ కల్పన

దాతలకు మదర్‌థెరెసా విజ్ఞాపన

విజయవాడ, మార్చి 15 (సమాచార్)

"స్వాతంత్ర్యాన్ని నేను ముందు" అన్న రోటరీ లక్ష్యాన్ని ప్రకటిస్తూ, వికలాంగులకు అనాథలకు ఆశ్రయం కల్పించడం ద్వారా లక్ష్య సిద్ధికి పాటు పడాలని మదర్ థెరెసా రోటరీ సభ్యులకు స్పష్టపరిచారు.

దీనాతుల ప్రియబాంధవిఅయిన మదర్ థెరెసాను అభినందిస్తూ, ఆమె గౌరవార్థం విజయవాడ తూర్పు రోటరీక్లబ్ ఇటీవల ఏర్పాటుచేసిన ఒకప్రత్యేక సమావేశంలో ఆమె పైవిధంగా స్పష్టపరిచారు. వారిలో మిషనరీలసంస్థ నడిపే నిర్వహణసంస్థల సహాయార్థం క్లబ్ తరపున శ్రీ సాల్మన్‌రాజు వెయ్యినూటపదహార్ల చెక్కును మదర్ థెరెసాకు బహూకరించారు. దక్షిణభారత పరిశోధనసంస్థ తరపున శ్రీ శానిదాగ్ 500 రూపాయల విలువగల మందులను విరాళంగా ప్రకటించారు.

శ్రీయుతులు యం.యస్. శాస్త్రి, పురుషోత్తం, సోమసుందరరావు, ఆర్. కృష్ణారావు, ఇన్నర్‌వీల్‌క్లబ్ కలిసి మొత్తం 990 రూపాయలు విరాళంగా ఇచ్చారు.

శ్రీ డి. సి. నాయుడు అధ్యక్షత వహించారు. మదర్ థెరెసాను శ్రీ హెచ్. ఎ. సద్దుమణిశాస్త్రి పరిచయం చేశారు.

నిర్మల్ హృదయ్‌భవన్ ప్రారంభోత్సవం

ధాటి మిషనరీల సంస్థ స్థాపించిన 'నిర్మల్ హృదయ్ భవన్' అనాథ గృహానికి జిల్లా కలెక్టర్ శ్రీ యస్. వెంకటం ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

మదర్ థెరెసా మాట్లాడుతూ పేద ప్రజలకు, అనాథలకు సేవచేయడానికి కొండయ్య వందన సమర్పణ చేశారు.

లోక్‌సభకు బడ్జెట్ సమర్పణ

(1వ పేజీ తరువాయి)

కేటాయించారు. పెట్రోలియం ఉత్పత్తికి ప్రణాళికా పెట్టుబడి వ్యయం 31 శాతం పెంచారు. రసాయన ఎరువులు, సిమెంటు ఉక్కు ఉత్పత్తి పెంపుదలకు పూర్వం కంటే పెద్ది మొత్తాలు కేటాయించారు. సైద్ధాంతిక సాంకేతిక శాస్త్ర రంగాలలో అభివృద్ధిసాధనకై పరిశోధనా అభివృద్ధి పన్ను విధించారు.

పారిశ్రామిక కార్మికులకు సామూహిక భద్రత కల్పించే నిమిత్తం కొత్త పథకం ప్రకటించారు. ఈ పథకం క్రింద కార్మికులు తమవంతు విరాళం చెల్లించకుండా-వైద్యపరీక్ష బీమా సౌకర్యం పొందవచ్చు. ఉద్యోగంలో ఉండగా మరణించే కార్మికులకు ప్రావిడెంటు ఫండ్ కాక అదనంగా కొంత సొమ్ము ముట్టచెబుతారు.

విద్యుత్తుకి ఉత్పాదనకు బడ్జెట్‌లో 129 కోట్లు కేటాయించారు. పిటిపాటుదల పథకాలకు 373 కోట్లు కేటాయించారు.

ప్రస్తుతం విదేశాలలో నివసిస్తున్న భారతీయులు తిరిగి స్వదేశం వచ్చినట్లయితే వారు తమ వెంట తెచ్చే సంపదపై ఏర్పాటైన పన్ను విధించకుండా మినహాయిస్తారు.

సంపదపన్ను కొత్త రేటు 5 లక్షల దాకా నగం శాతం ఐదు లక్షల ఒక రూపాయ నుండి పది లక్షలవరకు రెండు శాతం పది లక్షల నుండి 15 లక్షల దాకా నాలుగున్నర శాతం ఉంటుంది.

అన్ని హిందూ అవిభక్త కుటుంబాల విషయంలో సంపద పన్ను చెల్లింపు పరిమితిని రెండు లక్షల రూపాయల నుండి లక్ష రూపాయలకు తగ్గించారు.

సీలింగ్ చట్టం రాబోతున్న దృష్ట్యా చట్టాన్ని అనుసరించి సంపద పన్ను విధింపు నకు స్వస్తి చెప్పారు.

తీపులు, ఆంబులెన్సులు, సిక్ అండ్ ఫ్యాన్లపై సుంకాన్ని 5 శాతం తగ్గించారు.

రెడీమేడ్ వస్త్రాలు ఎగుమతిని ప్రోత్సహించడానికి వాటిపై ఎగ్జైజ్ సుంకం రద్దుచేశారు.

ఎగ్జైజ్ సుంకం పెంచిన వాటిలో కాగితం, కాగితపలకలు, పేపర్ బోర్డు మందులు, పాడ్డులపై యాంటిమనోవ్యాపు హక్కులు పొందినమందులు, జీరిడియం సిగరెట్లు, జీరిడియంసాసిలియాలు, పెయింట్లు వార్నిషులు, నూలువస్త్రాలు, నూలు రాతినార (అస్బెస్టాస్) ఉన్నాయి.

సరుకు విలువమీద పట్టి సుంకంవేసేపద్ధతి కనుకుండి కాగితానికి. కాగితం బోర్డుకు వర్తిస్తుంది. పోతే ఈ విధంగా విసుంటూపై ఇప్పటివరకు విధిస్తున్న సుంకాన్ని మామూలుగా సుంకంవిధించే పద్ధతికి మార్చారు.

ఈవిధంగామొత్తంసుంకాలహెచ్చింపు 58 కోట్ల 71 లక్షలమేర ఉండగా తగ్గింపు 43 కోట్ల 51 లక్షలమేర ఉంది. అంటే నికరాదాయం పెరుగుదల 15 కోట్ల 12 లక్షలు. ఇందులో కేంద్రంవాటా 8 కోట్ల 55 లక్షలు. రాష్ట్రాల వాటా 6 కోట్ల 57 లక్షలు.

కస్టమ్స్ సుంకాలకు సంబంధించి కాపిటల్‌గూడ్స్, డి.ఎం.టి. కృత్రిమనూలు మిశ్రమలోహ ఉత్పత్తులు, హార్డ్‌వేర్ ఉక్కు ఉత్పత్తులు, స్టెయిన్‌లెస్‌స్టీల్‌రేకులు రాగిపై దిగుమతి సుంకాలు పెంచారు. ఈ సుంకాల హెచ్చింపు మొత్తం 338కోట్ల 60 లక్షలు కాగా, తగ్గింపు మొత్తం 14 కోట్ల 90 లక్షల రూపాయలు. ఈవిధంగా అదనపు ఆదాయం 88 కోట్ల 70 లక్షలు.

ఎరువుల యంత్రాలు, పరికరాలు, న్యూక్లియర్ యంత్రాలు, కంప్యూటర్లు, కంప్యూటర్ సబ్‌సిస్టమ్స్‌పై దిగుమతి సుంకం తగ్గించారు.

కేంద్ర ఎగ్జైజ్, కస్టమ్స్ సుంకాల సవరణద్వారా కేంద్రానికి 1976-77లో మొత్తం 47 కోట్ల 25 లక్షల అదనపు ఆదాయం లభిస్తుంది.

రోడ్డుపై ఆదాయాన్ని పెంచటానికి స్టాంపు డ్యూటీలు హెచ్చించారు. ఇందువల్ల సాలుకు 22 కోట్ల 51 లక్షల మేర ఆదాయం పెరుగుతుంది.

మందులు, సౌందర్య సాధనాలపై ఎగ్జైజు సుంకం పెంపువల్ల లభించే 8 కోట్లు కూడా ఎక్కువగా రాష్ట్రాలకు చెందుతుంది. ఈ విధంగా రాష్ట్రాలకు మొత్తం 32 కోట్ల మేర లాభిస్తుంది.

ప్రత్యేకపన్నులలో రాయితీలప్రకటించే సమయం ఎంతో శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేయలేదు. అయితే పన్నులు సహేతుకంగా ఉంటే ప్రజలు వాటిని స్వచ్ఛందంగా చెల్లిస్తారని స్వచ్ఛందంగా గుప్తధనం వెల్లడించే ఇటువంటి పథకం ఎల్లకాలం అయినందున కనుక తగు రాయితీల విషయంగా మరిన్ని వివరాలు అందించాలని ఆయన అన్నారు.

కొత్త బడ్జెట్‌లో ఎగ్జైజ్ సుంకం రాయితీలపట్ల ప్రజలలో అర్థంకాకుండా లాభ పరిశీలన శ్రీ సుబ్రహ్మణ్యం తమ ప్రసంగంలో అన్నారు.

ప్రస్తుత పరోక్ష పన్నుల విధానాన్ని సమీక్షించడానికి ఒక కమిటీని నియమించడానికి నిర్ణయించినట్లు ఆయన ప్రకటించారు.

మార్కెట్టోఅమ్మే నూలు వస్త్రాలపై మీటరు పొడవు గరిష్ట చిరిను మీద్దాటి ప్రతిమీటరు చూరానికి ఒకరూపాయ చొప్పున తాన్లపై ముద్రించవలసి ఉంటుందని మంత్రి అన్నారు. సరుకు విలువమీద నూలు వస్త్రాలపై సుంకం వసూలు చేసే పద్ధతి వల్ల బట్టీలు నేర్చేవారు లాభపడతారని ఆయన అన్నారు. చేనేత, మరమగ్గాల పరిశ్రమల్లో ఉత్పత్తి రంగాలకుకూడా రాయితీ కొన్ని రాయితీలు ప్రకటించారు.

కంపెనీల లాభాలపై ఇంతవరకు విధిస్తున్న 10శాతం సర్‌చార్జీను, ఒకసారే అదనపుపన్నుగా విధించిన పొమ్మును వాటి పారిశ్రామికాభివృద్ధి బ్యాంకులలోతీసుకోవడం చేస్తే సరిపోతుంది విధించకుండా మినహాయిస్తారు.

పేటెంటు కంపెనీల పన్నులతగ్గింపు నకు లిచ్చినట్లుకూడా శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటించారు.

పన్నుల రాయితీ

(1వ పేజీ తరువాయి)

అమ్మకందారును ముద్రించేలా చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది.

నూలు వస్త్రాలపై వాటి తరపు బట్టి సుంకాలు విధించే పద్ధతిని ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

నూలుదారంమీద విధించే సుంకాలు చేట్లలోకూడా కొన్నిమార్పులు జరిగాయి. చేనేత, మరమగ్గాల రంగాలకు కొన్ని రాయితీలు ఇవ్వబడ్డాయి. చిన్నచిన్న మరమగ్గాల యజమానులకు మాత్రం రాయితీలు.

ముద్రణాలు, ప్రాతను ఉపయోగించే కాగితంమీద వాటి తరపుబట్టి 25 శాతం సుంకం విధిస్తారు. ఇతర రకాల కాగితం కాగితం బోర్డుల మీద వాటి తరపుబట్టి 20 శాతం సుంకం ఉంటుంది.

అయితే, పాఠ్య పుస్తకాలు, ఎక్సర్‌సైజ్ పుస్తకాల తయారీకివాడే కాగితముద్రణ కాగితంపై సుంకం విషయంలో ప్రస్తుతం ఇస్తున్న రాయితీలు కొనసాగుతాయి.

తువుకరకాల సిగరెట్లమీద ఎగ్జైజ్ సుంకం తగ్గుతుంది.

అయితే తరచ ఎక్కువగా తూంచే రకాల సిగరెట్లమీద సుంకం పెరుగుతుంది. మైన మార్పులు ఇవి:-

స్టెయిన్‌లెస్ స్టీల్ రేకులమీద దిగుమతి సుంకాన్ని వాటి తరపు బట్టి 220 శాతం నుంచి 320 శాతానికి పెంచారు.

రాగిమీద దిగుమతి సుంకాన్ని వాటి తరపుబట్టి 60 శాతంగా నిర్ణయించారు.

రసాయన ఎరువులు, కాగితం కర్మాగారాల స్థాపనకు దిగుమతి జేసు కొనే యంత్ర సామగ్రి, పరికరాలమీద కస్టమ్స్ సుంకాన్ని వాటి తరపుబట్టి 40 శాతం నుంచి 30 శాతానికి తగ్గిస్తారు.

కంప్యూటర్లు, కంప్యూటర్ సబ్‌సిస్టంలమీద ప్రాతిపదిక దిగుమతి సుంకాన్ని వాటి తరపుబట్టి 60 శాతం నుంచి 40 శాతానికి తగ్గిస్తారు.

19 నుండి 21వరకు సంజయ్‌గాంధి రాష్ట్ర పర్యటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15

ఈ నెల 19, 20, 21 తేదీలలో యువజన కాంగ్రెస్ నాయకుడు సంజయ్‌గాంధి రాష్ట్రాన్ని సందర్శించనున్నారు. ఆయనకు స్వాగతం చెప్పడానికి పెద్దఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. సంజయ్‌గాంధి ఆయన సతీమణి మేనకా 19వ తేదీ సాయంత్రం ఢిల్లీనుండి విమానంలో ఇక్కడికివస్తారు. 20వ తేదీ ఉదయం కృష్ణాఎక్స్‌ప్రెస్‌లో నీకింపరాబాదునుండి గుంటూరువెళ్లతారు. మార్గంలో జాజిపేట, వరంగల్, మహబూబాబాద్, ఖాజీపేట, ఖమ్మం, విజయవాడ స్టేషన్‌లలో ఆయనకు యువజన కాంగ్రెస్ స్వాగతం చెప్పడానికి ఏర్పాటు చేసింది. ఆయనవెంట ముఖ్యమంత్రి శ్రీ జి. వెంగళరావు, ఎ. పి. సి. సి. అధ్యక్షులు వి. వెంకటనారాయణ కేంద్ర మంత్రి కె. విద్యాదారయ్య తదితరులు ప్రయాణం చేస్తారు.

శ్రీ సంజయ్‌గాంధి 20వ తేదీన గుంటూరులో పెద్ద బహిరంగసభలో మరు 21వ తేదీన కాకినాడలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ వజ్రోత్సవ సమావేశంలో పాల్గొంటారు.

రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. శేషగిరిరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ సి.హెచ్. వెంకటేశ్వరరావు ఎ. పి. సి. సి. కార్యదర్శి కాలపి ఎస్సు, శ్రీ జి. సోమశేఖర్ ఒక ప్రకటనలో శ్రీ సంజయ్‌గాంధి ప్రసంగించే సభలకు యువకులు ఏర్పాట్లు ఎక్కువ సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఉపాధి అవకాశాల సమాచారంతో ప్రభుత్వ పత్రికలు

న్యూఢిల్లీ, మార్చి 15 (సమాచార్)

ఉద్యోగాలకు సంబంధించిన సమాచారంతో హిందీ, ఇంగ్లీషు భాషల్లో వారపత్రికలు ప్రచురించడానికి కేంద్ర సమాచార శాఖ నిర్ణయించింది. ఈ పత్రికలు రోజ్‌గార్ సమాచార్ పేరుతో హిందీలో, ఎంప్లాయ్‌మెంట్ న్యూస్ పేరుతో ఇంగ్లీషులో వచ్చేనెల 3వ తేదీ నుండి వెలువడుతాయి.

కేంద్ర ప్రభుత్వంలో, ప్రభుత్వరంగ సంస్థలలో, స్వతంత్ర ప్రతిపత్తిగల కార్పొరేషన్లలో, అతిథి సంస్థలలో వచ్చే ఖాళీలు. కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో పాటు కేంద్ర సిబ్బంది సెలక్షన్ కమిటీలు ప్రకటించే ఖాళీలకు సంబంధించిన సమాచారం ఈ పత్రికల్లో ఉంటుంది.

విదేశాలలోని భారతీయులకు అక్కడి ఉద్యోగ

వైజ్ఞానిక శాస్త్రపరిజ్ఞానం ద్వారా దారిద్ర్య నిర్మూలన

నూతనవ్యూహంపై నివేదికబడ్జెట్‌తోపాటు పార్లమెంటుకు సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 15

కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వి. సుబ్రమణ్యం ఈనేడు పార్లమెంటుకు బడ్జెట్‌తో పాటు దేశంలో గ్రామ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి నిమిత్తం నూతన వ్యూహరచన గురించి వివరిస్తూ నివేదిక ఒకటిసమర్పించారు. మన దేశంలో దారిద్ర్యాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు అంగబలంతోపాటు నీరు, జల, వ్యవసాయసంపదలను-అన్ని సహజ వనరులను బాగా వినియోగంలోకి తీసుకొనిరావడానికి ఆధునిక వైజ్ఞానిక, సాంకేతిక పరిజ్ఞానం ఉపయుక్తం అయ్యేలా చెయ్యాలనీ, ఈ విషయంలో మన పాత కాలపు అభిప్రాయాలు, పద్ధతులు పూర్తిగా మారాలనీ, ప్రాధాన్యతాక్రమం నిర్ణయించే విషయంలోకూడా ఈ విధమైన మార్పు జరగాలనీ శ్రీసుబ్రమణ్యం ఉద్ఘాటించారు. ఆయన తనివేదికలో అయిదు ప్రాతిపదిక లక్ష్యాలను గురించి వివరించారు.

అయిదు లక్ష్యాలు

30 కోట్ల వరకు ఉన్న కార్మిక, కర్షక, గ్రామిక వర్గాలకు చెందిన ప్రజలలో 15-59 వయస్సుల మధ్య వయస్సులైన పదికోట్ల నుంచి పన్నెండు కోట్ల మంది ప్రజలకు పూర్తిగా పనికల్పించి, ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలలో-ఉత్పత్తి పెంపుదలకు, ఉత్పత్తిశక్తి పెంపుదలకూ పథం రచించిన నిర్మాణ కార్యక్రమాలలో పాల్గొనేలా చెయ్యాలి. వ్యవసాయ ప్రాతిపదికగా ఉండే అనేక నూతన పరిశ్రమలు స్థాపించి ప్రస్తుతం నిరుద్యోగులుగా ఉన్న ప్రజలలో మరో 7 కోట్ల 50 లక్షల మందికి వ్యవసాయేతర పనులు కల్పించేందుకు వీలుగా ఉద్యోగాలు ఇవ్వాలి. సాంఘిక ప్రయోజనం, ప్రస్తుత అవసరాలు భవిష్యత్తులో అవసరాలు-ఈ అంశాలన్నీ దృష్టిలో ఉంచుకొని ఎంతో విలువైన మానవవనరులను- ముఖ్యంగా భూమి, నీరు వినియోగిస్తున్నవారు- భూములపై ప్రమేయంయాజమాన్యంఉన్నవారుఉత్పత్తి శక్తికి లేదా ప్రాధాన్యానికి సంబంధించిన కొన్ని కనీసపు ప్రమాణాలు సాధించి తీరవలసిన నిబంధన అమలులోకి తీసుకొనిరావలసి ఉన్నది. ప్రభుత్వ సంస్థలు, కాలపరిమితి ప్రమాణాలుసాధించి స్థానిక ప్రజలను సమాధానపరచగలిగే విధంగా ఉత్తమంగా కృషిచెయ్యాలి. ఇక బడవ లక్ష్యం ఏమిటంటే- ప్రజల మనస్సులనూ, సాంకేతికాలపు ఆలోచనా పద్ధతులనూ, అలవాట్లనూ పూర్తిగా మార్చివేసే విధంగా శాస్త్రీయ దృక్పథం కల్పించాలి. పారిశుద్ధ్యం, ఆరోగ్యం దగ్గర నుంచి పోషకాహారం, కుటుంబ నియంత్రణ వంటి అంశాలవరకు ప్రజల నిత్యజీవితంలో ఒక క్రొత్త దృక్పథం ఏర్పడాలి.

ఈ లక్ష్యాలు సాధించడానికి బహుముఖమైన నూతన దృక్పథం, సంస్థాగతమైన సంపూర్ణపరిణామం అవసరమని శ్రీ వి. సుబ్రమణ్యం తమనివేదికలో వివరించారు ఇప్పుడు మనం అంతరిక్షంలో నెలకొల్పిన కృత్రిమ ఉపగ్రహాల మూలంగా భూమిపైన ఏమి ఉన్నదీ- మన పంటలు ఎలా ఉన్నదీ, వరులలో వింత పీరు ప్రవహిస్తున్నదీ తెలుస్తున్నది. అంతమాత్రమేకాదు గనులలో ఏ మేరకు ఆయా ఖనిజాలు లభించగలవోకూడా పూర్తి వివరాలు ఈ ఉపగ్రహంపల్ల తెలుస్తున్నది. పూర్వం ఇటువంటి పరిస్థితి విస్పష్టతకు సంవత్సరాలు పట్టేది. ఇప్పుడు రోజులలో కాకపోయినా కొద్ది వారాలలో మనకి విషయాలన్నీ సర్వసమగ్రహంగా తెలుస్తున్నాయి. ఇందువల్ల ప్రయోజనం పొందాలి. వ్యవసాయోత్పత్తిశక్తి పెంపుదలకు నూతన సాంకేతిక పద్ధతులు అవలంబించాలి. భూసంస్కరణలు. భూముల వినియోగం విషయంలో నూతన దృక్పథం అలవరచుకోవాలి. గ్రామాలలో అందరి పౌరులకు కలిసి ఉమ్మడిగా ఆకుమడులు వెయ్యాలి. శాస్త్రీయ పద్ధతులలో వీటి పనుల నిర్వహణ జరగాలి. పంటలకు వచ్చే చీడల నివారణకు అధిక ప్రాధాన్యం కల్పించాలి. మత్స్య పరిశ్రమ అభివృద్ధి పరచాలి. ఆరోగ్య రక్షణకూ, కుటుంబ నియంత్రణకూ మరింత కట్టుదిట్టమైన కార్యక్రమాలు అమలుపరచాలి. ప్రస్తుతం వాడుతున్నఇందనానికి బదులుగా ఇతర వనరులను అభివృద్ధి పరచుకోవాలి. వ్యవసాయం ప్రాతిపదికగా ఉండే వివిధ పరిశ్రమలను వెలకొల్పుకోవాలనీ, నిర్వహణ విషయంలోనూ పునర్వ్యవస్థీకరణ జరగాలనికూడా శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సందర్భంగా వివరించారు.

వ్యవసాయరంగంలో నూతన సాంకేతిక పద్ధతులు అవలంబించడం మూలంగా ఆశించిన మేరకు సత్ఫలితాలు కలిగేలా చెయ్యాలి. ఇందుకు ముఖ్యంగా వ్యవసాయదారులు వివిధ ఉత్పత్తి కార్యక్రమాలు తగినంతశ్రద్ధగా, జాగ్రత్తగా నిర్వహించే స్థితిలో ఉండాలి. భూసంస్కరణల మూలంగా పెద్ద భూకమతాలను విస్తరించిన కమతాలుగా విడగొట్టినప్పుడు మాత్రాన చాలదు. భూముల యాజమాన్యం, వినియోగం విషయంలో సంస్కరణ-మార్పు తీసుకొనిరావాలి.

విస్తృతాల సరఫరా

వ్యవసాయదారులు వ్యవసాయోత్పత్తి పెంపొందించ చెయ్యడానికి వీలుగా మేలు రకం విత్తనాలు కేంద్రం సకాలంలో సరఫరా చెయ్యాలి. నిపుణుల అజమాయిషీలో ఈ విత్తనాల పంపిణీ జరగాలి. అయితే మేలురకం విత్తనాల ఉత్పత్తి స్థానికంగానే జరగాలి. గ్రామ స్థాయిలో ఉమ్మడి క్షేత్రాలలో వీటిని అధికాధికంగా పండించి రైతులకు సకాలంలో సరఫరా చెయ్యాలి. ముడుగుపిలి పారుదలతోపాటు పొలాలకు సాగునీటి సరఫరా నీటివనరుల నిర్వహణ వంటివన్నీ వ్యవసాయదారులు పరస్పరం సహకరించుకొంటూ కలిసి చెయ్యాలి. రైతులకు ఇటువంటి విషయాలు మమ్మందుగా వివరించాలనీ, క్షేత్ర ప్రదర్శన ప్రాజెక్టులు అమలు పరచాలనీ ఆ తర్వాత చట్ట రీత్యా, పరిపాలన రీత్యా ఇలాంటి ఏర్పాట్లు జరగాలని కూడా ఈ నివేదికలో సూచించడమైంది.

వ్యవస్థాగతమైన మార్పులుకూడాచాలా అవసరం. గ్రామాలకు హెచ్చుప్రాధాన్యం ఉండేవిధంగా మరింత విస్తృతమైన, శక్తివంతమైన ప్రాతిపదిక కల్పించి గ్రామ ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు వీలుగా ప్రస్తుతం ఉన్నసంస్థలను మార్పుచెయ్యాలి అభ్యర్థులను ఉద్యోగాలలో చేర్చుకొనే పద్ధతులలో శిక్షణ పద్ధతులలో కృషి నిర్వహణ ప్రమాణాలు నిర్ణయించడంలో, బహుమతులు ఇవ్వడంలో, శిక్షణనిచ్చిందడంలో ఒక్కమాటలో చెప్పాలంటే మొత్తం వ్యవస్థలో మార్పుతీసుకొనిరావాలి. ఈరంగంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల స్థాయిలో మార్గదర్శకంగా ఉండేందుకూ కృషి సమన్వయ పరచేందుకూ ప్రత్యేక సంస్థలు ఏర్పాటు చెయ్యాలని కూడా శ్రీసి. సుబ్రహ్మణ్యం తమ నివేదికలో సూచించారు. ఆయన మరో ముఖ్యమైన సూచనకూడా చేశారు. జిల్లా పరిషత్తుల, విస్తరణ కేంద్రాలు నెలకొల్పాలి.

ఇందుకు అనుగుణంగా రాజకీయ విద్యాప్రబోధం జరగాలి. కట్టుదిట్టమైన పద్ధతిలో ప్రజలను సమీకరించాలి. నివుణులు- అధికారులుకూడా క్రొత్త పార్యతలు నవ్వగించాలి. వారు నిర్వహణతలపనిన పాత్రను గురించి వివరించాలి. మొట్టమొదట సాంఘిక, రాజకీయ స్థాయిలో ప్రచారం, విద్యాబోధన, ప్రదర్శన, సమీకరణల ద్వారా ఈ లక్ష్యం సాధించాలి. నిపుణులు ఆయా కార్యక్రమాలలో ఎప్పటికప్పుడు అవసరాలకు అనుగుణంగా బాధ్యతలను గుర్తించి ప్రజలకు వివరించి హితంగా మెలగేలా పనిచెయ్యవలసి ఉంటుంది. ఈ నూతన పరిణామ సాధనకు ముఖ్యంగా ప్రజలే పూనుకోవాలనీ, అయితే లక్షలాది పేద ప్రజలు ఉన్న మన దేశంలో మొదట్లో ఈ కృషి రాజకీయ, సాంఘిక స్థాయిలో ప్రారంభం కావాలనీ, అధికారులు ఈ కృషిని సమన్వయపరచాలనీ ఆయన ఈ నివేదికలో వివరించారు.

పాలం పనులు

రబీ పైరును అక్కడిక్కడ నాము పుడుగు, హిప్సాపుడుగు ఆశించినట్లుగా తెలుస్తున్నది. నాము పుడుగు ఆశించిన చోట్ల దీని నివారణకు పదిశాతం బి. హెచ్. సి. పొడిని గాని, పదిశాతం కార్బారిల్ పొడిని గాని, పదిశాతం బాస్పోసిన్ పొడినిగాని ఎకరానికి పది కేజీల చొప్పున పైరు మీద చల్లాలి. లేదా యాభై శాతం పెంటాక్లోరోఫీనాల్ గాని, యాభై శాతం పెంటాక్లోరోఫీనేట్ గాని ఎకరానికి మూడువందల మిల్లీలీటర్ల చొప్పున వీటిలో కలిపి పైరుమీద చల్లవచ్చు. పీలయిన చోట్ల మొదుగా పైరు మీద ఒక ముళ్ళ కంపను లాగి తరువాత మందులపుడల్లడం మంచిది. అదేవిధంగా హిప్సా పుడుగు అంటే కాటాకు తెగులు ఆశించిన చోట్ల దీని నివారణకు పదిశాతం బి. హెచ్. సి. పొడిని ఎకరానికి పది కేజీల చొప్పున, తదిరోజులకొకసారి చొప్పున రెండు సార్లు పైరుమీద చల్లాలి.

నాగార్జునసాగరు ఎడమకాల్వ క్రింద సాగులోవున్న భూములకు ఈ నెలమధ్యనే ఒకటవ తారీఖున నీరు సరఫరా చేయడం నిలిపివేయబడుతుంది. పరోక్ష విషయం ఏమిటంటే కడప-కర్నూలు కాలువద్వారా సంవత్సరం ఏప్రిల్ నెల మధ్యనే యవ తారీఖు వరకు నీరు సరఫరా చేయబడుతుంది. కాబట్టిఆయాప్రాంతపు రైతులు అందుకు తగినట్లుగా వారి వారి పొలం పనులు కార్యక్రమాలనుచేపట్టటంపంచిది.

మిరపపైరు మీద కాయతొల్చువుడుగు నివారణకు ఆరు పాయింట్ బరు శాతం లింథేన్ పొడిని ఎకరానికి రెండుకేజీలను గాని, యాభైశాతం మాలథియాన్‌ను ఎకరానికి బదువందల మిల్లీలీటర్లను గాని వీటిలో కలిపి సాయంత్రం వేళల్లో పైరు మీద చల్లాలి. చలిటప్పుడు మొక్కల మొగ్గపుట్టలు నేల కూడ బాగా తడిసే ప్రజ్ఞాపురం, సిద్దిపేటలనుండి ఆర్. టి. సి. బస్ సౌకర్యం కలదు. బ్రాహ్మణ పల్లి రైల్వే స్టేషను నుండి నావరిగి గ్రామం వరకు బస్ సౌకర్యం కలదు.

ఆదాయంపన్ను రేట్ల వివరాలు

ఆదాయంపన్ను రేట్లను అన్ని స్థాయిలో తగ్గించారు. గరిష్ట స్థాయిలో పన్ను ఇప్పుడు 77 శాతం ఉండగా బడ్జెట్ ప్రతిపాదనలలో 66 శాతానికి తగ్గించారు. పన్ను మినహాయింపు పరిమితి 8 వేల స్థాయిలో యథాతథంగా ఉన్నది. గరిష్ట రేటు ప్రకారం పన్ను ఇప్పుడు 70 వేలకు పైబడిన ఆదాయానికే వర్తించగా దానిని లక్షకు పైబడిన ఆదాయానికి వర్తింపజేస్తున్నారు.

వ్యక్తుల విషయంలో వివిధ ఆదాయ వర్గాలకు వర్తించే ఆదాయంపన్ను వివరాలు ఈవిధంగా ఉన్నాయి.

ఆదాయ వర్గం	ప్రస్తుత రేటు	కొత్త రేటు
ఎనిమిది వేలకు లోపు	పన్ను లేదు	పన్ను లేదు
రు. 8,001-15,000	17 శాతం	15 శాతం
రు. 15,001-20,000	20 శాతం	18 శాతం
రు. 20,001-25,000	30 శాతం	25 శాతం
రు. 25,001-30,000	40 శాతం	30 శాతం
రు. 30,001-50,000	50 శాతం	40 శాతం
రు. 50,001-70,000	60 శాతం	50 శాతం
రు. 70,001-1,00,000	70 శాతం	55 శాతం
రు. 1,00,000 పైన	70 శాతం	60 శాతం

పైరేటు ప్రకారం పన్ను లెక్కకట్టి దానికి పదిశాతం చొప్పున సర్చార్జిని కలుపుతారు.

చలనచిత్ర దర్శకుడు బాలచందర్‌కు సన్మానం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 15

ప్రసిద్ధ చలనచిత్ర దర్శకుడు శ్రీకె. బాలచందర్‌ను నగరానికి చెందిన పలు సాంస్కృతిక సంఘాలవారు నేడు ఆర్థిక మంత్రి శ్రీ పిడతలరంగారెడ్డి అధ్యక్షతన గాంధీభవన్‌లో సన్మానించారు.

తనకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలర్పిస్తూ శ్రీ బాలచందర్ సినిమాలకు భాషాభేదంలేదని, చిత్రాలలో మనోభావాలను చూపడం జరుగుతుంది గనుక అవి భాషకు అతీతమైనవని అన్నారు. హైదరాబాద్‌లో తాను తమిళచిత్రాన్ని తీయడానికి నిర్ణయించినట్లు ప్రకటిస్తూ నిర్మాతలకు ఇక్కడ సౌకర్యాలు కల్పిస్తున్నదృష్ట్యా అనేకమంది ఇక్కడికి తరలిరావచ్చునని అన్నారు. తాను ఇక్కడతీసే చిత్రంలో దారికినంతవరకు స్థానికులకేఅవకాశమిస్తామని హర్షధ్వానాలమధ్య ప్రకటించారు.

శ్రీ రంగారెడ్డి తమఅధ్యక్షోపన్యాసంలో ఇటీవల వస్తున్న చిత్రాలు ఉత్సాహాన్ని కలుగజేస్తున్నాయని కొత్త నటీనటులకు అవకాశం ఇవ్వడమే గాక బాగా ఖర్చు ఉండే విధంగా తక్కువ వ్యయంతో వస్తున్నాయని అన్నారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా ప్రజల మనోభావాలలో పరివర్తనవచ్చేటట్టు చిత్రాలు నిర్మించాలని, మనిషి కష్టాలను చెప్పడమేగాక, వాన్ని తీర్చే మార్గంకూడా చెప్పాలన్నారు. భాషాభేదం లేకుండా రాష్ట్రంలో నిర్మించే అన్ని చిత్రాలకు పన్నుమీద ఇస్తామన్నారు.

శ్రీ దాసరినారాయణరావు దర్శకుడిని సూర్యునితో పోలుస్తే రాత్రి జారలు కనపించాలని సూర్యుడు దాక్కున్నట్టు చీకటి కుడు దాక్కుంటాడనీ, దర్శకుడు లేనిదే ఉత్తమ చిత్రం లేదు అని అన్నారు. శ్రీ బాలచందర్‌ను సూపర్‌స్టార్ అని పిలిచారు.

రచయిత శ్రీ భమిడిపాటి కృష్ణ శ్రీబాలచందర్‌తోచింది కాగితంమీద పేడారు. దాన్నే తెరమీద చూపుతారన్నారు. ధ్వనిని దృశ్యాన్ని, పాటను, మాటను తోడుగుర్రాలలాగానడిపిస్తారన్నారు.

"అంతులేనికథ" నిర్మాత శ్రీరామఖరం గణేష్ మాట్లాడుతూదక్షిణాదిభాషలన్నిటిలో ఒక్కోచిత్రం చొప్పున హైదరాబాద్‌లో నిర్మించాలనుకుంటున్నట్టు తెలిపారు. అంతులేనికథ చిత్రంపైపోటీపెట్టి విద్యార్థులకు పదిచేలదూపాయలువిలువచేసేస్థాలర్ షిప్‌లు ఇవ్వదలచినట్లు ప్రకటించారు.

నటి జయప్రద నటుడు రజనీకాంత్ వారాయణరావు దర్శకులు రాజారాంచాన్ వెంకటి శివరాం, ప్రభృతులు మాట్లాడారు. ఆరంభంలో సన్మాన సంఘంపక్షాన శ్రీ వి. కృష్ణంరాజు స్వాగతం చెప్పారు. శ్రీ వి. ఎ.వి. కాండిత్య సన్మానపత్రం సమర్పించారు. శ్రీకరన్‌కుమార్ ధన్యవాదాలర్పించారు. అనేక సంస్థల తరపున శ్రీ బాలచెందర్‌కు పూలమాలలువేశారు. సంగీత నాటక అకాడమీ అధ్యక్షుడు శ్రీ గోపాల స్వామి శాలువకప్పి బాలచందర్‌ను ఒక జ్ఞాపకచిహ్నం బహూకరించారు.

డాక్టర్ వివేకానందమూర్తి ధ్వన్యనుకరణ చేశారు. పద్మప్రసాద్ బృందం "పైడిరాజా" ఏకాంకికను ప్రదర్శించారు

చంపాపేటలో హరిజన కాలనీ

హైదరాబాద్, మార్చి 15

రాష్ట్రస్థాయిలో వచ్చే నెల 10, 11 తేదీలలో హరిజన మహాసభలు జరుగుతాయని రాష్ట్రసాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి ఇక్కడ తెలియచేశారు.

ఇటీవల చంపాపేటలో ఇరవైనిమిదివేల రూపాయల వ్యయంతో నిర్మించిన 18 గృహాల హరిజన కాలనీకి మంత్రి శ్రీ శ్రీరామమూర్తి ప్రారంభోత్సవం చేశారు. హరిజనులకు, ఆర్థికంగా వెనుకబడినవారి సంక్షేమానికి ప్రభుత్వంచేపట్టే కార్యక్రమాలను వారు సక్రమంగావినియోగించుకోవాలని సూచించారు.

చంపాపేటలో త్వరలో మంచినీటి సరఫరా పథకం అమలు జరుగుతుందని పట్టణాభివృద్ధిసంస్థ అధ్యక్షులు శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డి తెలియచేశారు.

సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ వి. సుదర్శనరావు అతిథులకు స్వాగతం చెప్పారు. సమితిలో నిర్మిస్తున్న ఏడు వందల హరిజన గృహాలలో నాలుగు వందల ఇండ్లు పూర్తి అయ్యాయి. నిధుల కొరతవల్ల మిగతా ఇండ్ల నిర్మాణం ఆగిపోయినదని ఆయన తెలియచేశారు.

అనంతరం మంత్రి శ్రీరామమూర్తి, పట్టణ అభివృద్ధి సంస్థ అధ్యక్షులు శ్రీమతి సరోజినీపుల్లారెడ్డి ఇక్కడ హరిజనులకు 58 ఇండ్ల స్థలాలు పంచిపెట్టారు. తుర్కయాంజాల్ గ్రామంలో మంత్రిశ్రీ శ్రీరామమూర్తి భూపతిలేని వారికి 85 ఇండ్ల స్థలాలు పంచిపెట్టారు.

తాండూరు సమితిలో కలెక్టర్ పర్యటన

తాండూరు, మార్చి 15

హైదరాబాద్ జిల్లాలోని తాండూరు పంచాయతీసమితిలో ఇటీవల జిల్లాకలెక్టర్ శ్రీ వేణుగోపాలరావుపర్యటించి వ్యవసాయ పశుగణాభివృద్ధి కార్యక్రమాలు పన్నుల వసూళ్ళు, విద్యా సహకార రంగాలలో అభివృద్ధిని, ఇతర కార్యక్రమాలను సమీక్షించారు. జిల్లావ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ రామ్మూర్తి సహకారశాఖ వివరణాధికారి, తాండూరుతహసీల్‌దార్ ఇతర అధికారులు ఈ కార్యక్రమానికి హాజరైనారు.

సడిగడ్డ పాలెంలో వేద విశ్వవిద్యాలయం త్వరలో ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 15 (ఎ. ఎన్. ఎస్)

గుంటూరుజిల్లా సడిగడ్డ పాలెంలోని వాసుదేవ ఆశ్రమంలో గురుకులపద్ధతిలో వేద విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుచేస్తారు.

ఈ ఆశ్రమంలో నాలుగువందలమంది వేద పండితులు ఉండి వెయ్యిమంది విద్యార్థులకు వేద వాఙ్మయం నేర్పుతారు వేదాలు, వైదిక సాహిత్యానికి సంబంధించిన శాస్త్రగ్రంథాలను భద్రంగా ఉంచడానికి గ్రంథాలయ భవనాన్ని నిర్మిస్తున్నారు.

నాచగిరిలో 21 నుండి బ్రహ్మోత్సవాలు

మెదక్, మార్చి 15

గజ్వేల్‌తాలూకా నాచగిరి గుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవములు ఈ నెల 21 వ తేదీ నుండి జరుగుతాయని దేవస్థానం దర్శక కరల సంఘ అధ్యక్షుడు శ్రీ ఎం. రంగారెడ్డి తెలియ చేశారు. 29 వ తేదీన స్వామి వారి రథోత్సవం, 30 తేదీన పూర్ణాహుతి జరుగుతాయి. 27 వ తేదీ నుండి 29 వ తేదీ వరకు ప్రతిరోజు సాహిత్య సంగీత కార్యక్రమాలు జరుగుతాయి. హైదరాబాదు, భువనగిరి, తూప్రాన్, మెదక్, పేమలవాడ నుండి ప్రత్యేకబస్‌సౌకర్యం కలదు.

20నుండి సిద్ధరామేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

నిజామాబాద్, మార్చి 15

కామారెడ్డితాలూకా నిక్కసూరుగ్రామానికి సమీపంలోఉన్న శ్రీ సిద్ధరామేశ్వర స్వామిదేవాలయంలో ఈనెల 20వ తేదీ నుండి24వ తేదీవరకు స్వామివారిబ్రహ్మోత్సవాలుజరుగుతాయి. 22వ తేదీన స్వామి వారి కల్యాణోత్సవం, రథోత్సవంజరుగుతాయి.

నిక్కసూరు రైల్వేస్టేషన్‌నుండి బండ్ల సౌకర్యంకలదు. కామారెడ్డి, మెదక్, పేమలవాడ నుండి ప్రత్యేకబస్‌సౌకర్యం కలదు.

క్రీడాభూమి

మెఫిస్ క్లబ్ ప్రపంచటెన్నిస్ ఛాంపియన్‌షిప్ విజయ్ కైవసం

మెంఫిస్, మార్చి 15 (ఎ.పి)

మెంఫిస్ రాకెట్‌క్లబ్ ప్రపంచటెన్నిస్ సింగిల్స్ పోటీలో ఇండియా అతగాడు విజయ్ అమృత్‌రాజ్ నేడు స్టాన్‌స్మిత్ (అమెరికా) ను 6-2, 0-6, 6-0 స్కోరుతో ఓడించి ఛాంపియన్‌షిప్ సాధించారు.

పోటీ బహుమతి సొమ్ము మొత్తం 60 వేల డాలర్లలో మొదటి బహుమతి సొమ్ము 17 వేలు విజయ్‌కు లభించింది. స్మిత్‌కు 7 వేల డాలర్లు లభించాయి.

ప్రపంచ ఛాంపియన్‌పోటీలో విజయ్ అమృత్‌రాజ్ గెలవడం ఇదేమొదటిసారి.

తర్వాత జరిగిన డబుల్స్‌లో విజయ్ అమృత్‌రాజ్, అతని అన్న ఆనంద్ అమృత్‌రాజ్ కలసి అమెరికా జంట రోస్కోటానర్, ఎడి. మార్టిన్‌లను 6-3, 6-4 స్కోరుతో ఓడించి 4 వేల డాలర్ల బహుమతి గెలుచుకున్నారు.

* * *

సిద్దిపేట కళాశాల క్రీడా వార్షికోత్సవం

మెదక్, మార్చి 15

మెదక్‌జిల్లా సిద్దిపేట కాలేజ్ క్రీడా వార్షికోత్సవం ఇటీవల వైభవంగా జరిగింది. జిల్లా కలెక్టర్ శ్రీ చాంగ్‌సన్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీ జోగయ్య స్వాగతం పలికారు. కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ విశ్వనాథం వార్షిక నివేదిక సమర్పించారు.

రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ ఇక్బాల్ అహమద్, తహసీల్దారు శ్రీ రామారావు, డి.యస్.పి. శ్రీ రామచంద్రారెడ్డి, యూత్ కో ఆర్డినేటర్ శ్రీ భాను దేవరావు, డి. ఇ. శ్రీ నారాయణరెడ్డి, వి.డి.ఓ. శ్రీ చలపతిరావు ఈఉత్సవంలో పాల్గొన్నారు.

కళాశాల క్రీడా సంఘం చైర్మన్ శ్రీ అశ్వనికుమార్ ఖన్నా మాట్లాడుతూ క్రీడా స్థలాల ఏర్పాటుకు నిధులను మంజూరు చేయాలని కోరారు. శ్రీ జోగయ్య వందన సమర్పణ చేశారు.

* * *

ఎల్లారెడ్డిలో ఆటలపోటీలు

హైదరాబాద్, మార్చి 15

ఎల్లారెడ్డి సమితి మాజీ అధ్యక్షుడు శ్రీ టి. బాలాగౌడ్ తమతండ్రి స్మారక నూతనంగా ఈ నెల 12 నుండి 14 వరకు ఎల్లారెడ్డిలో ఆటలపోటీలు నిర్వహించారు.

వాలీబాల్‌లో కామారెడ్డి వై. ఎస్. సి జట్టు, కబడ్డీలో జాన్సువాడ యూత్‌క్లబ్ టోర్నమెంట్‌లో ఎల్లారెడ్డి వై.ఎస్.సి జట్టు, టేబుల్ టెన్నిస్‌లో హెచ్.ఎం. ఖాన్, పిటిలలో హెచ్.ఎం.ఖాన్, పి. మాదుతిలజంట, టెన్నిస్‌లో డాక్టర్ ఎం. సామ్యూల్, హెచ్.ఎం. ఖాన్‌ల జంట గెలుపొందారు.

ఈ పోటీలకు ఆర్. డి. ఓ శ్రీ ఎస్. వెంకన్నయాదవ్ ప్రారంభోత్సవంచేశారు' జిల్లాకలెక్టర్ శ్రీ ప్రభాకరన్ బహుమతులను అందజేశారు.

జింఖానా రేసులకు నేడు వీడ్కోలు

ఆఖరిరోజు ఉల్లాసం మందు రేసు ఘోర్ కాను మొత్తం రు 1,521/-తో మధ్యాహ్నం 1-45 గంటలకు ఘోర్ కాస్టు పూల్‌తో మొదటి రేసు ప్రారంభమవుతుంది ఈ ఆఖరి రోజును అదనంగా ప్రత్యేకవంతమైనదిగా చేసుకోవటానికి 4 కప్ ఈవెంట్లు

చస్‌నాలా గని ప్రమాదబాధితుల సహాయనిధికి

సానుభూతితో ఉదారంగా విరాళాలివ్వండి!

వారి కుటుంబాల పునరావాసానికి తోడ్పడండి!

(ఈ విరాళాలకు ఆదాయం పన్ను వుండదు)

మీ విరాళాలను క్రాస్డ్ చెక్కుల ద్వారా

శ్రీ ఎస్. ఎన్. ఆచార్య, జాయింట్ సెక్రటరీ,

ఉక్కు మరియు గనుల మంత్రిత్వశాఖ, ఉద్యోగ్‌భవన్,

న్యూఢిల్లీకి పంపండి.

(బీహార్ ముఖ్యమంత్రి మరియు కేంద్ర ఉక్కు మరియు గనుల మంత్రి ఉమ్మడిగా జారీచేసిన ప్రకటన)

పన్ను చెల్లింపుదారులారా ?

ఆదాయం పన్ను, సంపద పన్ను, బహుమతి పన్ను చెలించవలసిందిగా మీకు డిమాండ్ నోటీస్ అందిందా ?

డిమాండ్ నోటీసు అందిఉంటే, చెల్లించవలసిందిగా కోరిన పన్ను మొత్తాన్ని, నోటీసులో పేర్కొన్న గడువులోగా చెల్లించేట్లు చూడండి.

తప్పనిసరి అయిన కారణం వలన గడువులోపల ఆ కోరిన పన్ను మొత్తాన్ని మీరు చెల్లింపలేని స్థితిలో ఉంటే, గడువును పొడిగింపవలసిందిగా గానీ, వాయిదాలతో చెల్లించేందుకు అనుమతింపవలసిందిగా గానీ, వ్రాతపూర్వకంగా మీ అసెసింగ్ ఆఫీసర్‌కు దరఖాస్తు పంపుకోండి.

మీరు చెల్లించకపోతే ఏం జరుగుతుంది ?

చెల్లింపవలసిందిగా కోరిన పన్ను లేదా వాయిదాను సకాలంలో చెల్లించకపోతే మిమ్మల్ని మొత్తమంతటికీ దివాలా చేసిన వారిగా పరిగణిస్తారు : మీరు —

(i) వడ్డీ చెల్లించాల్సి ఉంటుంది.

(ii) శిక్షకు గురవుతారు.

(iii) పన్నురాబట్టే సర్టిఫికేట్ క్రింద మీ మీద నేరం మోపి, మీ చర/స్థిరాస్తులను జప్తు చేయవచ్చు. ఇంకా ఇటువంటి నిర్బంధ చర్యలకు గురవుతారు.

గుర్తుంచుకోండి

పన్ను, జరిమానా లేదా వడ్డీని బుద్ధిపూర్వకంగాఎగవేసినట్టయితే కఠినకారాగారవాసశిక్ష విధిస్తారు

(i) చెల్లించవలసినది లక్ష రూపాయలకు పైబడితే ఆరు నెలలకు తక్కువ గాకుండా, 7 నెలలకు మించకుండా జైలుశిక్ష.

(ii) ఇంకా తక్కువ మొత్తానికి మూడు నెలలకు తక్కువగాకుండా 3 సంవత్సరాలకు మించకుండా జైలు శిక్ష.

* కొన్ని వివరించవలసిన తప్పుల కారణంగా మిమ్మల్ని చెల్లించవలసిందిగా కోరిన పన్ను మొత్తం సరికాకపోతే, ఈ వివరణ చేయవలసిందిగా మీ అసెసింగ్ అధికారికి దరఖాస్తు పెట్టుకొని, వడ్డీ చెల్లింపవలసిరావడం లేకుండా, చెల్లింపవలసిందిగా కోరిన పన్నును నోటీసులో ఇచ్చిన గడువులోగా చెల్లించండి.

* అసెస్‌మెంట్ సరికాదని మీరు పంపుకునే అపీలును అనుమతించాలంటే,

(i) మీ రిటర్న్ ప్రకారం ఆదాయం పన్ను లేదా సంపద పన్ను చెల్లించి ఉండాలి.

(ii) ఆదాయం పన్ను రిటర్ను పంపుకొని ఉండకపోతే, అడ్వాన్స్ పన్ను చెల్లించి ఉండాలి.

పన్నులు గడువులోపల చెల్లించండి — మీకూ, దేశానికీ అది శ్రేయోదాయకం

జారీ చేసినవారు : డైరెక్టర్ ఆఫ్ ఇన్స్‌పెక్షన్ (పబ్లికేషన్స్ అండ్ పబ్లిక్ రిలేషన్స్) ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంట్, న్యూఢిల్లీ.

davp 75/687

నేడే చూడండి నేడే చూడండి

రోజూ 3 ఆటలు : 2.30, 6.15, 9.30



సుదర్శన్-70 ఎం.ఎం. (ఎయిర్ కూల్డ్, హైదరాబాదు) వీరా (ఎయిర్ కూల్డ్, హైదరాబాదు) అలంకార్ (సికింద్రాబాదు)

కాకతీయ (వరంగల్) అంబే (ఖమ్మం) శ్రీనివాస (మిర్యాలగూడ)

అడ్వాన్స్ బుకింగ్: అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ. 11 గంటల నుండి 1 గంట వరకు సా. 4 గంటల నుండి 6 గంటల వరకు పైతరగతులకు కలదు.

విజయవంతమైన 15వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30

వెంకటేశ-ఎయిర్ కండిషన్డ్, హైదరాబాదు అంజలి-సికింద్రాబాదు

రాజరాజేశ్వరి (వరంగల్) వెంకటేశ్వర (కరీంనగర్)

విజయవంతమైన 5వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30



సంగం (ఎయిర్ కండిషన్డ్, హైద్రాబాద్) రాజేశ్వర్ (సికింద్రాబాద్)

రామా (వరంగల్) వెంకటలక్ష్మి (ఖమ్మం) శ్రీనివాస గోదావరి ఖని

అడ్వాన్స్ బుకింగ్:-అన్నిథియేటర్లలోనూ రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు, సా॥ 4 గంటలనుండి 6 గంటలవరకు పైతరగతులకు కలదు

Printed by K. R. Pattabhiram B.A., for the Proprietors of The Deccan Chronicle Press 36 Sarojini Devi Road Secunderabad Managing Editor and Publishers K. R. Nandagopal L.M.E.E. Editor Gora Sastry.

వెంకటేశ

16, 17, 18 తేదీలలో ఉదయం 11-30 గంటలకు

ఇంటి గుట్టు

ఎన్. టి. రామారావు, సావిత్రి, రేలంగి, ఆర్. నాగేశ్వరరావు

విజయవంతమైన 16వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-30, 6.15, 9-30

పిచ్చిమారాజు

అమర్ (మిర్యాలగూడ) జగత్ (హైదరాబాద్)

ప్రభాత్-నిజామాబాదు

నరసింహ-నాగార్జునసాగర్

నేడు 103వ రోజు

కర్ణ కలర్

బి.ఆర్. పంతులు

ఎన్. టి. రామారావు, శివాజీగణేశన్, సావిత్రి, దేవిక

బాలాజీ చిత్రమందిర్ (ఖమ్మం)

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—ఎన్. ఎన్. ఎ. పి. రిలీజ్

నేడే చూడండి!

మేరా జీవన్ (ఈస్ట్‌మన్‌కలర్)

విద్యాసిన్హా, అంబికా మోహన్, దుష్యంత్. ఎ.కె. హంగల్.

డ్రీంలాండ్ నవరంగ్

3-30, 6-30, 9-30 ఉ. 11-45 గం.

విజయవంతమైన 18 వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30



నిర్మాత కొణంటి రవీంద్రనాథ్-చౌదరి విజయబాబీడు

ప్రభాత్ (హైదరాబాద్) సత్య (అల్వాల్)

పిక్చర్ ప్యాలెస్ (విశాఖపట్నం) 19-3-76 నుండి భారత్ (మహబూబ్‌నగర్)

నేడు 116వ రోజు

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

సంగీత నాట్యకళారాధన

నవరసం నరకం

రీగల్-హైదరాబాద్

వసంత్ టాకీస్ (సికింద్రాబాద్)

తదుపరి మార్పు:

సెలక్టు-బల్లారం

విజయవంతమైన 19వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30

సుదర్శన్-35 ఎం.ఎం. ఎయిర్ కూల్డ్ హైదరాబాద్

నటరాజ్ మహబూబ్‌నగర్ భవానీ కాకినాడ

వెంకటేశ్వర (కొల్లాపూరం) ఉదయభాస్కర్ (భద్రాచలం)

తదుపరి మార్పు:

భాస్కర్ నల్గొండ శ్రీనివాసటాకీస్ గోదావరి ఖని

విజయవంతమైన 26వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు: 2-30, 6-15, 9-30

సాగర్ హైదరాబాద్ సత్యనారాయణ అదిలాబాదు

దిల్ కుష్ టాకీస్ బోధన్

శాంతి-(ఎయిర్ కూల్డ్, హైదరాబాద్)

రోజూ ఉ॥ 11-15 గం॥

విచిత్ర కుటుంబం

కా॥ ఎన్.టి. రామారావు, కృష్ణ, సావిత్రి, కోటేశ్వరరావు, విజయ నిర్మల.

8వ సంయుక్తవారం

యష్ చోప్రా

"కభీ కభీ"

(ఈస్ట్‌మన్ కలర్)

షహీదారహమాన్, శశికపూర్, అమితాబ్ బచన్, రాఖీ, నీతూసింగ్, రిషికపూర్.

విక్రాంతి అల్కా

నటరాజ్ 70ఎంఎం

రోజూ 3 ఆటలు 3.00, 6.15, 9.30

9వ సంయుక్తవారం

శాంతి-ఎయిర్ కూల్డ్

రోజూ 3 ఆటలు: 6.00, 6.15, 9.30

16వ హౌస్ ఫుల్ వారం

రాజశ్రీ ప్రొడక్షన్స్ (ప్రై) లిమిటెడ్

గీత్ గాతా చల్

(ఈస్ట్‌మన్‌కలర్)

సచిన్, వరికా, పద్మఖన్నా, మెహమూద్, జానియర్, రాజేంద్రనాథ్.

రామకృష్ణా-35 ఎం.ఎం.

3-30, 6-30, 9-30

19-3-76వ తేదీ శుక్రవారం

(బ్రహ్మాండమైన విడుదల!

ప్రేమ, అనురాగం కన్న డబ్బుగొప్పదా! చక్కని సంగీతభరిత సాంఘిక చిత్రం!

ఎ. వి. పిలిమ్స్

జమీన్ అస్మాన్

(ఈస్ట్‌మన్‌కలర్)

అశోక్‌కుమార్, సునీల్‌దత్, రేఖా, యోగితాబాలి.

నిర్మాత, దర్శకుడు: ఎ. వీరప్పన్

సంగీతం: కిశోర్ కుమార్

లత అల్కా కల్పన

ఎయిర్ కూల్డ్ కాలిబండ కవాడిగూడ

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6 30, 9-30

మీ సీట్లను ముందుగా రిజర్వు చేసుకోండి

ఉ॥ 11 గం॥ నుండి 1 గం॥ వరకు సా॥ 4 గం॥ నుండి 6 గం॥ వరకు

—బాంబే పిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

నేడే చూడండి!

పెక్స్‌టాంట్ రేఖా మరియు రణధీర్ కపూర్ కలసి నటించిన

కుందన్ పిలిమ్

అజ్ కా మహాత్మా

(ఈస్ట్‌మన్‌కలర్)



రణధీర్‌కపూర్ రేఖా, రంజిత్, బిందు శక్తిముఖర్జీ, శెట్టి, జీవన్

అశోక్ ఎయిర్ కండిషన్డ్ సైక్లైన్ ఎయిర్ కూల్డ్

ఆశా ఎయిర్ కూల్డ్ సంగీత్ ఎయిర్ కండిషన్డ్

రోజూ 3 ఆటలు: 3.30, 6.30, 9.30.

—సిండే ఎంటర్‌ప్రైజెస్ విడుదల

ప్రభాత్

రోజూ ఉ॥ 11-30 గంటలకు

భలే తమ్ముడు

ఎన్. టి. రామారావు, కె. ఆర్. విజయ

కమల్

రోజూ ఉదయం 1-00 గం.

బొమ్మా? బొరుసా?

కా. బలం, రాజబాబు, రమాప్రభ, రామకృష్ణ.

సుదర్శన్ 70 mm ఎయిర్‌కూల్డ్

16, 17, 18 తేదీలలో

రోజూ ఉ॥ 11-15 గంటలకు

పెద్దమనిషి

కా. శివాజీగణేశన్, శారద

సుదర్శన్ 35 mm

16, 17, 18 తేదీలలో

రోజూ ఉ॥ 11-15 గంటలకు

చండీరాణి

కా॥ ఎన్. టి. రామారావు, జానకి, ఎస్వీ రంగారావు, రేలంగి.

5వ సంయుక్తవారం



దీపక్ చిత్రాణి

2.30, 6.15, 9.30

లక్ష్మి (వరంగల్) వినోదా డీలక్స్ (ఖమ్మం)

19-3-76 శుక్రవారం

(బ్రహ్మాండమైన ప్రారంభం!

నిర్మాత కుర్రా అప్పారావు

తారా: విజయనిర్మల, వి. వరలక్ష్మి, శివాజీగణేశన్, గీతాంజలి, నాగేష్, జయశంకర్.

కమల్ హైదరాబాద్ రీగల్ హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

వద్దశ్రీ శివాజీగణేశన్‌కు, కళాతపస్వి శ్రీ విశ్వనాథ్ కంఠకంఠం.

నేడే చూడండి నేడే చూడండి

రోజూ 3 ఆటలు. 2-30, 6-15, 9-30

గమనిక:- శ్రీనివాస 35 ఎంఎం లో 18వ తేదీ గురువారంతరకు రోజూ 4 ఆటలు ఉదయం 11.30, 2 30, 6.15, 9.30

శ్రీనివాస-35 ఎంఎం ఎయిర్ కూల్డ్, హైదరాబాద్ శ్యామ్ ఎయిర్ కండిషన్డ్, సికింద్రాబాద్ శోభన బాలానగర్

అప్సర లాల్‌దర్వాజ ప్యారడైజ్ సికింద్రాబాద్ వెంకటేశ్వర మిర్యాలగూడ

నవీన్-రాఘవమహాల్ 19-3-76 నుండి అశోక్ వెంకటేశ్వర

వరంగల్ ఖమ్మం విజయవాడ కరీంనగర్

అడ్వాన్స్ బుకింగ్:- అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ॥ 11 గంటల నుండి మ॥ 1 గంట వరకు సా॥ 4 గంటల నుండి 6 గంటల వరకు పైతరగతులకు కలదు.



శాంతి ఎయిర్ కూలు అజంతా సికింద్రాబాద్

18వ తేదీ నుండి 21వ తేదీ వరకు రోజూ 4 ఆటలు: 11-45, 2-45, 6-30, 9-30

మరియు 19వ తేదీ నుండి శోభన-బాలానగర్

అడ్వాన్స్ బుకింగ్ ఆటల వేళలో కలదు.

విజయవంతమైన 26 వ సంయుక్త వారం

రోజూ 3 ఆటలు 2-30, 6-15, 9-30

బసంత్ హైదరాబాదు సరోజ్ వరంగల్ భాస్కర్ నల్గొండ వెంకటేశ్వర సూర్యాపేట

వాణార్జున మరియు లక్ష్మీటాకీస్ (మిర్యాలగూడ) వెంకటేశ్వర (మంచిర్యాల)

ముఖ్యాగమనిక:- అవంత్యాశ్రమ ప్రేక్షకుల సౌకర్యార్థం హైదరాబాదులో జరిగిన తెలుగు సినీ నటీనటుల "నటీవిశ్వరి" కార్యక్రమం ప్రత్యేక రీతి మాపోస్టాడు చిత్రంతో "ప్రదర్శింపబడుచున్నది. మరియు "ప్రేమనగర్" శతదినోత్సవ సందర్భాలి రీతి "బవంత్"లో పోస్టాడు చిత్రంతో చూపబడును.

—విజయా సురేష్ పిక్చర్స్ రిలీజ్